TGTEL/26/A2635

వాస్తవాలు పలుకు DD9 వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 79 | 01-08-2026 బుధవారం | పేజీలు: 08 | వెల: 3/-

## పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు TOMCOMదే బాధ్యత

**స్కిల్ యూనివర్సిటీల్లో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి**
**ఏటీసీల్లో అత్యాధునిక కోర్సులకు ప్రాధాన్యం**
**డిమాండ్‌కు తగినట్లు నర్సింగ్ కళాశాలల ఏర్పాటు**
**శక్తి శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలతో పాటు ఉద్యోగార్థులకు అవసరమైన పాస్‌పోర్టు, ఆయా దేశాల్లో వారికి ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. శక్తి శాఖపై ఆ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉత్తర తెలంగాణ మిగతా 3 లో..



## రెవెన్యూ అధికారుల సూచన మేరకే కొండాపూర్ లో ప్రభుత్వం భూమికి ఫెన్సింగ్

- కొండాపూర్ సర్వే నంబర్ 59లోనే ఫెన్సింగ్ వేసినట్లు హైడ్రా వెల్లడి
- సర్వే నంబర్ 60లోకి హైడ్రా వెళ్లలేదని వివరణ
- అధికారుల సమక్షంలోనే ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు
- సుధారాణి ఫిర్యాదు చేయలేదని పేర్కొన్న హైడ్రా

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
కొండాపూర్‌లో ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయడంపై వస్తున్న ఆరోపణలకు హైడ్రా శుక్రవారం మిగతా 2 లో..

## పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత!



**యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**
**తీరని విషాదంలో బీఆర్ఎస్ వర్గాలు**
**ఈ నెల 26న హనుమకొండలో గుండెపోటు**
**తొలి చికిత్స కోసం రోహిణి ఆస్పత్రికి తరలింపు**
**9 సార్లు సీపీఆర్ చేసిన వైద్యులు**
**అక్కడి నుంచి సికింద్రాబాద్ యశోదకు తరలింపు**
**అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో ప్రత్యేక చికిత్స**
**కేసీఆర్ సహా పలువురు ప్రముఖుల పరామర్శ**
**కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నేతలు**
**బ్రెయిన్ ఎంఆర్ఐలో ఆక్సిజన్ లోపం గుర్తింపు**
**అర్ధరాత్రి 12.51 గంటలకు తుదిశ్వాస విడిచిన సుదర్శన్ రెడ్డి**
**జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన రాజకీయ ప్రస్థానం**
**తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సీనియర్ నాయకుడు, వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి (52) గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమించడంతో తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి 12.51 గంటల సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మరణించినట్లు మిగతా 2 లో..

# శ్రీశైలం జలాశయానికి ఉధ్ధృతంగా వరద

## చిగురిస్తున్న ఆయకట్టు రైతాంగ ఆశలు

**కృష్ణా నది ఎగువన భారీ వర్షాలు**
**శ్రీశైలానికి నీటి ప్రవాహంతో కదలిక**
**క్రమంగా నిండుతున్న ప్రాజెక్టు సామర్థ్యం**
**ఒకటిన్నర రోజులోనే 4.67 టీఎంసీల చేరిక**
**జూరాల స్పిల్‌వే, విద్యుత్ కేంద్రాల నుంచి ప్రవాహాలు**
**మరో మూడు రోజులు ప్రవాహం కొనసాగే అవకాశం**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రసిద్ధ శ్రీశైలం జలాశయానికి చాలా రోజుల తర్వాత భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రధానంగా జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలానికి ప్రస్తుతం 1,05,709 క్యూసెక్కుల మేర వరద నీరు నమోదు అవుతోంది. ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటుండటంతో ఆయకట్టు పరిధిలోని రైతాంగం రాబోయే పంటల సాగుపై ఆశలు పెంచుకుంటోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ఉధృతంగా వస్తున్న ప్రవాహాల వల్ల ప్రస్తుతం నీటిమట్టం 830.70 అడుగులకు మిగతా 2 లో..



## ఇప్పుడు ప్రశ్నలు కాదు, పరిష్కారాలే లక్ష్యం

- నీట్ పేపర్ లీక్‌పై మౌనం వీడిన రాఘవ్ చద్దా
- నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన బీజేపీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా
- ప్రతిపక్షంలో ప్రశ్నించానని, ఇప్పుడు పరిష్కారాలు చూపడం తన బాధ్యత అని వ్యాఖ్య
- విద్యార్థుల ఆవేదన సమంజసమేనని స్పష్టం

2



## ఫార్ములా ఈ-కార్ రేసు కేసు విచారణ ఆగస్టు 25కు వాయిదా

**నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరైన కేటీఆర్, ఇతర నిందితులు**
**తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేసిన కోర్టు**
**కేటీఆర్‌కు మద్దతుగా పెద్దఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు**
**కోర్టు పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం**
**రూ.55 కోట్లకు పైగా నిధుల దుర్వినియోగం జరిగిందని ఏసీబీ ఆరోపణ**


**హైదరాబాద్, (డిడి9 వార్త):**
ఫార్ములా ఈకార్ రేసు కేసులో తదుపరి విచారణను నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆగస్టు 25కు వాయిదా వేసింది. ఈ కేసులో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌తో పాటు ఏ2గా ఉన్న మాజీ హెచ్ఎండీఏ కమిషనర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బి.ఎల్.ఎన్. రెడ్డి శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. కేటీఆర్‌కు మద్దతుగా మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో మిగతా 2 లో..

## ఉధృతంగా గోదావరి

**ఇసుక క్వారీల్లో చిక్కుకున్న 38 మంది**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వీరాపురం వద్ద ఘటన**
**వరద నీరు ఒక్కసారిగా చేరడంతో ఇసుకపాయల్లో చిక్కుకున్న కార్మికులు, డ్రైవర్లు**
**30 మందికి పైగా లారీ డ్రైవర్లు, 8 మంది స్థానికులు సురక్షిత తరలింపునకు ప్రయత్నాలు**
**పడవలతో సహాయక చర్యలు ప్రారంభించిన స్థానికులు**
**భద్రాచలం వద్ద తొలి ప్రమాద హెచ్చరిక..**
**చర్ల-వెంకటపురం రాకపోకలు నిలిపివేత**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
గోదావరి నదిలో వరద ఉధ్ధృతి పెరగడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వీరాపురం సమీపంలోని ఇసుక క్వారీల్లో 38 మంది చిక్కుకున్నారు. వరద నీరు వేగంగా ఇసుకపాయల్లోకి చేరడంతో 30 మందికి పైగా లారీ డ్రైవర్లు, ఎనిమిది మంది స్థానికులు బయటకు రాలేక అక్కడే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అధికారులు, స్థానికులు మిగతా 2 లో..



## రేషన్‌కార్డు ఈకేవైసీకి మరో నెల గడువు

- ఆగస్టు 31 వరకు అవకాశం
- ఇవాళతో ముగియాల్సిన గడువును మరో నెల పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆగస్టు 31 వరకు ఈ-కేవైసీ పూర్తి చేసుకునే వెసులుబాటు
- ఈ-కేవైసీ లేకుంటే రేషన్ పంపిణీలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం
- కార్డుదారుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం
- ఆగస్టు 1 నుంచి 31 వరకు మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ

2

## 'క్రిమినల్ వేస్ట్' వ్యాఖ్యలు కలకలం

**ఇంజినీరింగ్ విద్యార్థులపై ముఖ్యమంత్రి "క్రిమినల్ వేస్ట్" వ్యాఖ్యలు**
**ఈ వ్యాఖ్యలతో తెలంగాణలో చెలరేగిన రాజకీయ దుమారం**
**సీఎం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్, బీజేపీ**
**రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్**



**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**
తెలంగాణలోని ఇంజినీరింగ్ విద్యార్థుల ఉపాధి నైపుణ్యాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన 'క్రిమినల్ వేస్ట్' వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి.
హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రతిఏటా 1.1 లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ, వారిలో కొందరు కనీసం ఉద్యోగ దరఖాస్తును కూడా నింపలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
"ఇంజినీరింగ్ పట్టభద్రులకు ఒక తెల్ల కాగితం ఇచ్చి అప్లికేషన్ రాయమంటే రాయలేని పరిస్థితి నెలకొంది. ఇది 'క్రిమినల్ వేస్ట్'. ఇంజినీరింగ్ చదివామంటూ చిన్న ఉద్యోగాలకు వెళ్లరు, అదే సమయంలో అవసరమైన నైపుణ్యాలను కూడా అలవర్చుకోరు" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.
ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డిని "చీప్ మినిస్టర్" అని సంబోధిస్తూ, ఆయన విద్యార్హతలను ప్రశ్నించారు. "రియల్ ఎస్టేట్ బ్రోకర్ స్థాయి నుంచి బ్లాక్‌మెయిలర్‌గా ఎదిగారు" అంటూ ఘాటు విమర్శలు చేశారు. విద్యార్థులపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడానికి ముఖ్యమంత్రికి ఉన్న అర్హత ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. తన జీవితంలో మిగతా 2 లో..



## బెదిరింపులతో నోర్లు మూయించలేరు

**కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ తీవ్ర ఆగ్రహం**
**మోదీ, అమిత్ షాలపై విరుచుకుపడ్డ రాహుల్**
**విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు చేశారని మండిపాటు**
**సోషల్ మీడియా ఖాతాల తొలగించారని ఆరోపణలు**
**కేంద్రానివి కక్షసాధింపు చర్యలేనన్న మల్లికార్జున ఖర్గే**
**జెన్-జీ యువత దేశానికి భవిష్యత్తు**
**కేంద్రానికి హెచ్చరికలు జారీ చేసిన ప్రతిపక్ష నేత**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై విద్యార్థులు చేపడుతున్న నిరసనల నేపథ్యంలో కేంద్రంలోని అధికార బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. విద్యార్థుల ఆందోళనలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అక్రమ మార్గాలను ఎంచుకుంటోందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మిగతా 2 లో..

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం!



**భివండిలో నాలుగు అంతస్తుల భవనం కూలి 9 మంది మృతి!**
**రాత్రి వేళ ఒక్కసారిగా సంభవించిన ఘోర విపత్తు**
**ప్రమాదకర భవనంగా మున్సిపల్ అధికారుల ముందస్తు గుర్తింపు**
**యజమాని అలసత్వమే కొంపముంచిందనే అనుమానాలు**
**రాత్రి 9 గంటలకు పగుళ్లు, భయాందోళనలో ప్రజలు**
**సామగ్రితో బయటకు వస్తుండగానే విరుచుకుపడ్డ శకలాలు**
**అక్కడికక్కడే 9 మంది దుర్మరణం..**
**పలువురికి గాయాలు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
మహారాష్ట్రలోని భివండి నగరంలో గురువారం రాత్రి అత్యంత దారుణమైన ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బాలాజీ నగర్ ప్రాంతంలో ఉన్న నాలుగు అంతస్తుల 'కోహినూర్' భవనం ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా కూలిపోవడంతో తొమ్మిది మంది అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరికొందరు ప్రమాద తీవ్రతకు భవన శిథిలాల మిగతా 2 లో..

# ఉధృతంగా గోదావరి

మొదటిపేజీ తరువాయి

వారిని సురక్షితంగా తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టారు.
వరద నీరు పెరుగుతున్నట్లు గుర్తించిన కొందరు లారీ డ్రైవర్లు ముందుగానే తమ వాహనాలతో బయటకు వచ్చేయగా, మిగిలిన వారు నీటి మట్టం ఒక్కసారిగా పెరగడంతో ఇసుకపాయల్లోనే చిక్కుకుపోయారు. దీంతో స్థానికులు పడవల్లో అక్కడికి వెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు.
ఘటన సమాచారం అందుకున్న చర్ల సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి వెంటనే వీరాపురం చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ, వరద ప్రభావం మరింత పెరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.
ఎగువ ప్రాంతాల నుంచి గోదావరికి భారీగా వరదనీరు చేరుతుండటంతో చర్ల ములుగు జిల్లా వెంకటపురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుండటంతో అధికారులు ఇప్పటికే తొలి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని అధికార యంత్రాంగం సూచించింది.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత

మొదటిపేజీ తరువాయి

యశోద ఆస్పత్రి వైద్యులు అధికారికంగా వెల్లడించారు. ఆయన అకాల మరణంతో కుటుంబ సభ్యుల్లో, ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర శోకఛాయలు అలుముకున్నాయి. ఆయన భౌతికకాయానికి పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ నెల 26వ తేదీన హనుమకొండలోని తన నివాసంలో ఉన్న సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు ఒక్కసారిగా తీవ్రమైన గుండెపోటు రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే వరంగల్‌లోని రోహిణి ఆస్పత్రికి తరలించారు. అక్కడి అత్యవసర వైద్యుల బృందం ఆయన ప్రాణాలను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించింది. గుండె స్పందన పూర్తిగా ఆగిపోవడంతో వైద్యులు వెంటవెంటనే తొమ్మిది సార్లు సీపీఆర్ (CPR) నిర్వహించారు. ఎంతో శ్రమించిన తర్వాత ఆయన గుండెలో స్వల్పంగా స్పందన రావడంతో వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు.
పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుకు గురయ్యారన్న వార్త తెలియగానే బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, సీనియర్ నేత హరీష్ రావులు వెంటనే వరంగల్ రోహిణి ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. మెరుగైన అడ్వాన్స్‌డ్ వైద్య సహాయం కోసం ఆయనను వెంటనే హైదరాబాద్‌కు తరలించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానల్ ద్వారా, సకల సదుపాయాలు ఉన్న అంబులెన్స్‌లో సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు.
యశోద ఆస్పత్రిలోని అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో పెద్ది సుదర్శన్ రెడ్డిని ఉంచి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో అత్యవసర చికిత్స అందించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆస్పత్రికి వచ్చి వైద్యులతో మాట్లాడారు. సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కొండంత ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రార్థనలు చేశారు.
అయితే, యశోద ఆస్పత్రి వైద్యులు ఎంత శ్రమించినప్పటికీ ఆయన ప్రాణాలను కాపాడలేకపోయారు. గుండెపోటు వచ్చిన ప్రారంభ సమయంలోనే చాలా సేపు మెదడుకు రక్తం సరఫరా కాక స్పృహ కోల్పోవడం వల్ల ఆయన నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని వైద్యులు తెలిపారు. ఈసీజీ, బ్రెయిన్ ఎంఆర్ఐ, టీసీడీ పరీక్షల్లో మెదడుకు ఆక్సిజన్ అందకపోవడం వల్ల జరిగిన తీవ్ర నష్టానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించాయని పేర్కొన్నారు. పరిస్థితి క్షీణించడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత 12.51 గంటలకు ఆయన గుండె ఆగిపోయింది.
1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామంలో జన్మించిన పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రారంభంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. అనంతరం 2001లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ప్రారంభించిన సమయంలో ఆ పార్టీలో చేరారు. కేసీఆర్‌కు అత్యంత నమ్మకమైన, విశ్వసనీయమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అదే ఏడాది దుగ్గొండి నుంచి జెడ్పీటీసీ సభ్యుడిగా భారీ మెజారిటీతో గెలిచి తన సత్తా చాటారు. 2004లో బీఆర్ఎస్ జిల్లా పార్టీ కన్వీనర్‌గా, 2005లో రాష్ట్ర పార్టీ కన్వీనర్‌గా నియమితులై తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యంత చురుగ్గా పాల్గొన్నారు. సుమారు ఎనిమిదేళ్లకు పైగా వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సేవలందించారు.
తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బీఆర్ఎస్ తొలి ప్రభుత్వ హయాంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్‌గా కీలక బాధ్యతలు లభించాయి. ఆ పదవిలో ఆయన సరుకుల పంపిణీ వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చారు. 2014 శాసనసభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలైనప్పటికీ, ఆ తర్వాత 2018 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమించారు. గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి నర్సంపేట బరిలో నిలిచినప్పటికీ ఆయన విజయం సాధించలేకపోయారు. ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలపై పోరాటాలు సాగించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి, నర్సంపేట ప్రజలకు తీరని లోటని పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం!

మొదటిపేజీ తరువాయి

కింద చిక్కుకుపోయారు. ఈ హఠాత్ పరిణామంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు వ్యక్తమయ్యాయి.
ప్రమాదానికి గురైన ఈ కోహినూర్ భవనంలో ఒక్కో అంతస్తుకు 12 గదుల చొప్పున మొత్తం 48 గదులు ఉన్నాయి. ఇది చాలా ఏళ్ల నాటి పాత భవనం కావడంతో, దీనిని ప్రమాదకరమైనదిగా మరియు నివాసయోగ్యం కానిదిగా స్థానిక మున్సిపల్ అధికారులు ముందే గుర్తించి నోటీసులు ఇచ్చారు. అయితే, అధికారుల హెచ్చరికలను భవన యజమాని తీవ్రంగా నిర్లక్ష్యం చేశాడని సమాచారం. భవనాన్ని ఖాళీ చేయించకుండా, నిబంధనలకు విరుద్ధంగా రిపేరు పనులు చేపట్టడమే ఈ భారీ ప్రమాదానికి కారణమైంది.
గురువారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో పెద్ద శబ్దంతో భవనానికి భారీ పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో విషయం గ్రహించిన స్థానిక నివాసితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం తప్పదని భావించిన చాలా కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశాయి. కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని విలువైన సామగ్రిని సర్దుకుని బయటకు వస్తున్న సమయంలో ఊహించని ఘోరం జరిగిపోయింది.
సరిగ్గా రాత్రి 11:30 గంటల సమయంలో భవనానికి చెందిన 'బి బ్లాక్' ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. సామాన్లు సర్దుకుని బయటకు వస్తున్న వారు, లోపల ఉన్నవారు భారీ శకలాల కింద నలిగిపోయారు. ఈ ఘోర ఘటనలో తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్ర గాయాలతో శకలాల కింద చిక్కుబడిపోయారు. ప్రమాద శబ్దం విన్న చుట్టుపక్కల ప్రజలు భయంతో వణికిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), థానే విపత్తు ప్రతిస్పందన దళం, అగ్నిమాపక సిబ్బంది మరియు స్థానిక పోలీసులు భారీ యంత్రాలతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ ఆపరేషన్ కోసం ప్రత్యేకంగా డాగ్ స్క్వాడ్, ఫైర్ ఇంజిన్లు, అంబులెన్సులు, భారీగా మట్టి మరియు కాంక్రీట్ తొలగించే జేసీబీ యంత్రాలను మోహరించారు. శిథిలాల కింద ఇంకా కొందరు చిక్కుకుని ఉండే అవకాశం ఉండటంతో రెస్క్యూ టీమ్‌లు ఎంతో శ్రమిస్తున్నాయి.
ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ భయంకర పరిస్థితులు వెలుగులోకి వస్తుండటంతో, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. యజమాని నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన తమ వారిని చూసి బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తుండటంతో భివండి ప్రాంతం శోకసంద్రంలో మునిగిపోయింది.

# శ్రీశైలం జలాశయానికి ఉధృతంగా వరద



మొదటిపేజీ తరువాయి

చేరుకుంది. అలాగే ఈ జలాశయం యొక్క మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 50.26 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి ఇన్ ఫ్లో ఇదే రీతిలో కొనసాగితే నీటి నిల్వలు మరిన్ని అడుగులు పెరిగే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.
గత కొన్ని రోజులుగా నీటి రాక లేక వెలవెలబోయిన జలాశయంలోకి కేవలం ఒకటిన్నర రోజు వ్యవధిలోనే గణనీయంగా నీరు వచ్చి చేరింది. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో 42.148 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ, గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి 46.8234 టీఎంసీలకు పెరిగింది. అనతి కాలంలోనే 4.67 టీఎంసీల నీరు డ్యామ్‌లోకి చేరడంతో అన్నదాతల ముఖాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.గురువారం సాయంత్రం లెక్కల ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టులోకి మొత్తం 85,421 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ఇందులో జూరాల జలవిద్యుత్ కేంద్రం పవర్‌హౌస్ ద్వారా 38,225 క్యూసెక్కులు, స్పిల్‌వే గేట్ల ద్వారా 47,196 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం వైపు వదులుతున్నారు. గురువారం రాత్రి సమయానికి ఈ ప్రవాహం మరింతగా పుంజుకుని 1.09 లక్షల క్యూసెక్కులకు చేరడంతో నదీ పరివాహకం హోరెత్తుతోంది.
ప్రస్తుతం వస్తున్న ప్రవాహం మరో మూడు రోజుల పాటు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన రాబోయే మూడు రోజుల్లో శ్రీశైలం జలాశయంలోకి అదనంగా సుమారు 25 టీఎంసీల నీరు వచ్చి చేరే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది గనుక నిజమైతే శ్రీశైలం నీటిమట్టం మరింత వేగంగా పెరిగి నీటి కొరత పూర్తిగా తీరే మార్గం సుగమమవుతుంది.మరోవైపు ఎగువ నుంచి వస్తున్న నీటితో జూరాల జలాశయం నిండుకుండను తలపిస్తోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణా జలాలను దిగువకు విడుదల చేస్తుండటంతో జూరాల వద్ద నీటిమట్టం గంటగంటకూ పెరుగుతోంది. జూరాలకు 80,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో, విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 47,000 క్యూసెక్కులను వదులుతున్నారు. అంతేకాకుండా శ్రీశైలానికి నీటిని పంపేందుకు జూరాల వద్ద 10 గేట్లను ఎత్తివేశారు.
ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జూరాల స్థానిక పరివాహక ప్రాంతాల నుంచి కూడా ప్రవాహాలు తోడవుతున్నాయి. జూరాల పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ఇందులో 4.657 టీఎంసీల నీరు ఉంది. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి నిరంతరంగా నీటిని వదులుతుండటంతో కృష్ణా నదీ పరివాహక ప్రాంతమంతా జలకళతో సంతరించుకుంది.కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులు వేగంగా నిండుతుండటంతో రాయలసీమ, కోస్తాంధ్రలోని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాట్లు వేయడానికి, పంటలు సాగు చేయడానికి నీటి విడుదలపై ఆశలు చిగురిస్తున్నాయి. తాగునీటి, సాగునీటి అవసరాలకు నీటి కొరత తీరుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం మరియు నీటిపారుదల శాఖ అధికారులు కూడా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# బెదిరింపులతో నోర్లు మూయించలేరు

మొదటిపేజీ తరువాయి

తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ఎన్ని బెదిరింపులకు పాల్పడినా దేశంలోని 'జెన్‌జీ' (GenZ) యువత నోళ్లను మూయించలేరని స్పష్టం చేశారు. విద్యార్థులపై కేసులు నమోదు చేస్తూ, సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు మండిపడ్డారు.
నీట్ ప్రశ్న పత్రం లీకేజీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న యువతపై ప్రభుత్వం కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై తొలుత పోలీసులు లాఠీఛార్జి చేసి తీవ్రంగా గాయపరిచారని, ఇప్పుడు వారిపై కేసులు పెడుతూ, సోషల్ మీడియా ఖాతాలను డిలీట్ చేయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఈ దేశానికి ఉజ్వల భవిష్యత్తు అని, ప్రధాని మోదీ ఈ దేశానికి గతమని అభివర్ణించారు. బెదిరింపు రాజకీయాలతో యువతను భయపెట్టలేరని, విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు.
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శల బాణాలు సంధించారు. జులై 20న నిర్వహించిన 'సంసద్ చలో' కార్యక్రమంలో భద్రతా బలగాలు లాఠీలు, పెల్లెట్ గన్స్ ఉపయోగించి విద్యార్థులపై విచక్షణారహితంగా దాడులు చేశాయని ఆరోపించారు. నిరసన ఉపసంహరించుకుంటే ఎలాంటి కేసులు పెట్టబోమని హామీ ఇచ్చి, ఇప్పుడు దాన్ని తుంగలో తొక్కి విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని విమర్శించారు. యువత సోషల్ మీడియా ప్రొఫైళ్లను బ్లాక్ చేయడం, మహిళల వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయడం వంటి చర్యలు కేంద్ర ప్రభుత్వ అభద్రతా భావానికి నిదర్శనమని మండిపడ్డారు.
ఈ మొత్తం వ్యవహారంలో జవాబుదారీతనం వహించాల్సిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు రాకుండా తప్పించుకుంటున్నారని, ఇది ఆయన అహంకారానికి నిదర్శనమని ఖర్గే విమర్శించారు. ఇలాంటి దమనకాండతో నిజాలను ఎక్కువ కాలం దాచలేరని, యువత ఇప్పటికే బీజేపీ అసలు స్వరూపాన్ని గ్రహించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి నిజంగా నైతిక బాధ్యత ఉంటే, అక్రమ అణచివేతకు బాధ్యత వహిస్తూ అమిత్ షా చేత తక్షణమే రాజీనామా చేయించాలని ఖర్గే డిమాండ్ చేశారు.మరోవైపు, జులై 20న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన తీవ్ర బలప్రయోగంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరగాలంటే ఒక స్వతంత్ర కమిటీ ద్వారా నిష్పాక్షిక దర్యాప్తు జరగడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులపై లాఠీఛార్జ్ చేస్తున్న దృశ్యాలు, జాతీయ జెండా పట్టుకున్న ఒక విద్యార్థిని పౌర దుస్తుల్లో ఉన్న వ్యక్తి రోడ్డుపైకి నెట్టివేస్తున్న వీడియోను కూడా రాహుల్ సోషల్ మీడియాలో పంచుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.
విద్యార్థులపై జరిగిన బలప్రయోగాన్ని నిరసిస్తూ, అలాగే అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల వినియోగంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి చెందిన ఎంపీలు గురువారం రోజున పార్లమెంట్ ప్రాంగణంలోని మకర్ ద్వార్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. విపక్షాలకు చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు ప్లకార్డులు చేతపట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జులై 20న జంతర్‌మంతర్ వద్ద అమాయక విద్యార్థులపై దారుణంగా బలప్రయోగానికి ఆదేశాలు జారీ చేసింది ఎవరో ప్రభుత్వం తక్షణమే వెల్లడించాలని ఎంపీలు గట్టిగా డిమాండ్ చేశారు.

# ఫార్ములా ఈ-కార్ రేసు కేసు విచారణ ఆగస్టు 25కు వాయిదా

మొదటిపేజీ తరువాయి

పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నాంపల్లి కోర్టుకు చేరుకున్నారు. దీంతో కోర్టు పరిసర ప్రాంతాల్లో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. భద్రతా ఏర్పాట్లను పోలీసులు కట్టుదిట్టం చేశారు.
ఈ కేసులో ఫార్ములా ఈరేస్ నిర్వహణ, ట్రాక్ నిర్మాణం, ఇతర ఏర్పాట్ల పేరిట హెచ్ఎండీఏ నిధుల నుంచి రూ.55 కోట్లకు పైగా ఖర్చు చేశారని ఏసీబీ ఆరోపిస్తోంది. అధికారిక రికార్డులు లేకుండానే వ్యయాలు జరిపి ఆడిట్ ప్రక్రియను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని దర్యాప్తులో గుర్తించినట్లు పేర్కొంది.
అలాగే మూడు సీజన్లకు సంబంధించిన ఖర్చులను ఒకే రేసుకు సంబంధించిన వ్యయంగా చూపించి, కేబినెట్ ఆమోదం అవసరం లేకుండా వ్యవహరించారని ఏసీబీ అభియోగాలు మోపింది. ఆర్‌బీఐ నిబంధనలు, పన్ను విధానాలను ఉల్లంఘిస్తూ విదేశీ సంస్థలకు నిధులు బదిలీ చేశారని, దీనివల్ల ప్రభుత్వంపై పన్నుల రూపంలో రూ.8.06 కోట్ల అదనపు భారం పడిందని ఆరోపించింది.
కేటీఆర్, అర్వింద్ కుమార్‌లపై ప్రాసిక్యూషన్‌కు అవసరమైన ప్రభుత్వ అనుమతులు లభించిన అనంతరం ఏసీబీ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో కేసు తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేస్తూ ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఇప్పుడు ప్రశ్నలు కాదు, పరిష్కారాలే లక్ష్యం

- ✻ **నీట్ పేపర్ లీక్‌పై మౌనం వీడిన రాఘవ్ చద్దా**
- ✻ **నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన బీజేపీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా**
- ✻ **ప్రతిపక్షంలో ప్రశ్నించానని, ఇప్పుడు పరిష్కారాలు చూపడం తన బాధ్యత అని వ్యాఖ్య**
- ✻ **విద్యార్థుల ఆవేదన సమంజసమేనని స్పష్టం**
- ✻ **పేపర్ లీక్‌లను రాజకీయ కోణంలో కాకుండా వ్యవస్థ సమస్యగా చూడాలని సూచన**
- ✻ **భవిష్యత్‌లో కంప్యూటర్ ఆధారిత నీట్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడి**

**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**
నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఇంతకాలం మౌనం పాటించడంపై తొలిసారిగా బీజేపీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా స్పందించారు. పార్లమెంట్‌లో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడుతూ.. తాను ఇంతకాలం మీడియా కోసం వ్యాఖ్యలు చేయలేదని, సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చే వరకు వేచి చూశానని చెప్పారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం తన బాధ్యత కాగా, ఇప్పుడు అధికార పక్షంలో ఉండటంతో పరిష్కారాలు అందించడం తన బాధ్యతగా మారిందని పేర్కొన్నారు.పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. "నీట్ పేపర్ లీక్‌పై ఎందుకు మాట్లాడలేదని చాలామంది నన్ను ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను నిజాయితీగా లేవనెత్తాను. ఇప్పుడు అధికార పక్షంలో ఉన్నందున ప్రశ్నలు అడగడం కాదు, పరిష్కారాలు చూపించడమే నా బాధ్యత" అని చద్దా అన్నారు. కెమెరాల ముందు మాట్లాడి వార్తల్లో నిలవడం తన లక్ష్యం కాదని, ఫలితం రావడమే ముఖ్యమని చెప్పారు.
నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆవేదన పూర్తిగా సమంజసమేనని చద్దా పేర్కొన్నారు. ఒక విద్యార్థికి నీట్ పరీక్ష కుటుంబ భవిష్యత్తును మార్చే అవకాశం అని, అందుకోసం వారు కోటా, ఢిల్లీ వంటి నగరాలకు వెళ్లి సంవత్సరాల పాటు కష్టపడతారని అన్నారు. తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ కోచింగ్‌కు ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. "మీ కోపం, మీ బాధ, మీ ఆవేదన అన్నీ సమంజసమే" అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. విద్యార్థుల ఆందోళనను ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్వీకరించారని, సంరక్షకుడిలా స్పందించి పరీక్షా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారని చద్దా తెలిపారు. దేశంలో తొలిసారిగా పేపర్ లీక్‌లను అరికట్టేందుకు సమగ్ర చట్టపరమైన వ్యవస్థను తీసుకొచ్చామని చెప్పారు. నీట్ పేపర్ లీక్ కేసులో కేవలం 75 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారని వెల్లడించారు. భవిష్యత్‌లో నీట్ పరీక్షలను ఓఎంఆర్ షీట్ల ద్వారా కాకుండా పూర్తిగా కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నట్లు చద్దా ప్రకటించారు. దీంతో పేపర్ లీక్‌లకు పెద్దఎత్తున అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడ్డారు. పేపర్ లీక్‌లను రాజకీయ కోణంలో చూడకూడదని, అది దేశవ్యాప్తంగా ఉన్న దీర్ఘకాలిక సమస్య అని చద్దా అన్నారు. ఏ రాష్ట్రంలో జరిగినా, ఏ పార్టీ అధికారంలో ఉన్నా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రాజకీయాల కంటే జవాబుదారీతనం, నైతికత ముఖ్యమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్, తన మాజీ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా చద్దా విమర్శలు చేశారు. పంజాబ్‌లో ఫార్మసీ ఆఫీసర్ నియామక పరీక్షలో బ్లూటూత్ పరికరాల ద్వారా అక్రమాలకు పాల్పడిన ఘటనను ప్రస్తావిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. అలాగే కర్ణాటకలో జరిగిన ఎస్ఎస్ఎల్‌సీ ప్రశ్నపత్రాల లీక్ ఘటనను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పైనా విమర్శలు గుప్పించారు. చివరగా యాంటీ పేపర్ లీక్ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని చద్దా కోరారు. పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో మళ్లీ విశ్వాసం పెంపొందించేందుకు ఈ చట్టం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

# రేషన్‌కార్డు ఈకేవైసీకి మరో నెల గడువు



- ✻ **ఆగస్టు 31 వరకు అవకాశం**
- ✻ **ఇవాళతో ముగియాల్సిన గడువును మరో నెల పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం**
- ✻ **ఆగస్టు 31 వరకు ఈ-కేవైసీ పూర్తి చేసుకునే వెసులుబాటు**
- ✻ **ఈ-కేవైసీ లేకుంటే రేషన్ పంపిణీలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం**
- ✻ **కార్డుదారుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం**
- ✻ **ఆగస్టు 1 నుంచి 31 వరకు మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ**
- ✻ **లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఈ-కేవైసీ పూర్తి చేయాలని సూచన**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
రేషన్‌కార్డు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. ఇవాళతో ముగియాల్సిన ఈకేవైసీ గడువును మరో నెల రోజులు పొడిగిస్తూ ఆగస్టు 31 వరకు అవకాశం కల్పించింది. ఈకేవైసీ పూర్తికాకపోతే నిత్యావసర సరుకుల పంపిణీలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.
పౌరసరఫరాల శాఖ ప్రకారం, ఇప్పటివరకు ఈకేవైసీ చేయని రేషన్‌కార్డు లబ్ధిదారులు ఆగస్టు 31లోగా ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. గడువులోగా ఈకేవైసీ పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా, ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు మూడు నెలలకు సంబంధించిన రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో లబ్ధిదారులు తమ ఈకేవైసీని త్వరగా పూర్తి చేసుకుని రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

# 'క్రిమినల్ వేస్ట్' వ్యాఖ్యలు కలకలం

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ఎప్పుడైనా పోటీ పరీక్షలు రాశారా? లేదా ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారా? ఎక్కడైనా ఉద్యోగం చేశారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.
ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. తక్షణమే సీఎం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
మరోవైపు బీజేపీ నేతలు సైతం ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇది యువతను కించపరచడమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఉద్యోగాల కల్పనతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాజకీయంగా విమర్శలు వెల్లువెత్తడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తాను విద్యార్థులను విమర్శించలేదని, వారికి సరైన నైపుణ్యాలు అందించడంలో విఫలమవుతున్న విద్యా వ్యవస్థను మాత్రమే ఉద్దేశించానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సైతం ముఖ్యమంత్రికి మద్దతుగా నిలిచారు. విద్యార్థుల్లోని నైపుణ్యాల అంతరాన్ని సరిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశమని పేర్కొంటూ కేటీఆర్ విమర్శలను తిప్పికొట్టారు.

# రెవెన్యూ అధికారుల సూచన మేరకే కొండాపూర్ లో ప్రభుత్వం భూమికి ఫెన్సింగ్: హైడ్రా

మొదటిపేజీ తరువాయి

వివరణ ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 59లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలన్న రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకే ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని స్పష్టం చేసింది. ఈ చర్యలు పూర్తిగా రెవెన్యూ శాఖ సూచనల ప్రకారమే జరిగాయని, హైడ్రా స్వతంత్రంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని వెల్లడించింది. హైకోర్టు తీర్పు ఆధారంగా సర్వే నంబర్ 59లోని ప్రభుత్వ భూమిగా గుర్తించిన సుమారు 19 ఎకరాలకు ఫెన్సింగ్ వేసినట్లు హైడ్రా తెలిపింది. ఈ ప్రక్రియ మొత్తం ఆర్డీవో, తహసీల్దార్, సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల సమక్షంలో, పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించినట్లు పేర్కొంది. రెవెన్యూ అధికారులు చూపించిన హద్దుల వరకే ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని స్పష్టం చేసింది.
సర్వే నంబర్ 59లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త వేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్న తాత్కాలిక షెడ్డును తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది. అక్కడ పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను కూడా తొలగించి ప్రభుత్వ భూమిని శుభ్రం చేసినట్లు తెలిపింది.
సర్వే నంబర్ 60లోకి హైడ్రా వెళ్లలేదని సంస్థ స్పష్టంగా పేర్కొంది. సర్వే నంబర్ 60లో తనకు చెందిన 350 గజాల ప్లాట్ ప్రహరీని హైడ్రా, రెవెన్యూ అధికారులు కూల్చివేశారని ఆరోపిస్తూ పి. సుధారాణి కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఈ వివరణ ఇచ్చినట్లు తెలిపింది.సర్వే నంబర్ 60లో తన స్థలం ఉందని పి. సుధారాణి ఆక్రమణల తొలగింపు చర్యలకు ముందు గానీ, తర్వాత గానీ హైడ్రాను సంప్రదించలేదని, ఎలాంటి ఫిర్యాదు కూడా చేయలేదని హైడ్రా పేర్కొంది. తాము రెవెన్యూ అధికారులు నిర్దేశించిన హద్దుల మేరకే చర్యలు చేపట్టామని, వివాదాస్పద స్థలాల్లో స్వతంత్రంగా జోక్యం చేసుకోలేదని మరోసారి స్పష్టం చేసింది.

# ఆర్మూర్‌లో 100 శాతం ఓటర్ల సవరణ పూర్తి

- **ఆర్మూర్‌లో 100 శాతం ఓటర్ల సవరణ పూర్తి**
- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి**

**నిజామాబాద్ జిల్లా, జూలై 31 (డీడీ9 వార్త) :**

ఆర్మూర్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా 100 శాతం ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్‌ను విజయవంతంగా పూర్తి చేశామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ సాయి గార్డెన్‌లో నిర్వహించిన 'సిర్' అవగాహన సదస్సు కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడం గర్వకారణమన్నారు. దీనికోసం అహర్నిశలు శ్రమించిన ఆర్మూర్ బిఎల్ఏలకు, సూపర్‌వైజర్లకు, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకట్రాం రెడ్డికి, సిర్ ఇన్చార్జిగా వ్యవహరించిన నుడా చైర్మన్ కేశ వేణుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 25,800 వరకు డబుల్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు మారిన వారి సమాచారాన్ని సేకరించామని చెప్పారు. గ్రామాల్లోనూ, పట్టణంలోనూ రెండు చోట్లా ఓట్లు ఉన్న వారి వివరాలను పరిశీలించి, సుమారు 25,330 బోగస్ ఓట్లను తొలగించి రెండు రోజుల క్రితమే ఈ ప్రక్రియను దిగ్విజయంగా పూర్తి చేశామని వివరించారు. ఏ కార్యక్రమమైనా ఆర్మూర్ నియోజకవర్గం నుంచే ప్రారంభించడం తమకు పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో అవగాహన సమావేశాలు నిర్వహించిన ఘనత ఆర్మూర్ నియోజకవర్గానికే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. కొత్తగా నియమితులైన మండల, గ్రామ కమిటీల అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్క అర్హులైన పౌరుడి ఓటు నమోదుకు కృషి చేస్తామని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను వేదికపై ఘనంగా నిర్వహించారు. వినయ్ కుమార్ రెడ్డి ఆయనచే కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, నుడా చైర్మన్ కేశ వేణు, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మారా చంద్రమోహన్ రెడ్డి, బాల్కొండ ఇన్చార్జ్ సునీల్, సీనియర్ నాయకురాలు ఆకుల లలిత, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల అధ్యక్షులు, సర్పంచులు, బిఎల్ఏలు, సూపర్‌వైజర్లు, బూత్ ఇన్చార్జిలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు TOMCOMదే బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్య ప్రాచ్య దేశాలకు వెళుతుంటారని, ఈ క్రమంలో వారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బందిపడుతున్నారని సీఎం తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి పాస్‌పోర్టులు ఇప్పించడంతో పాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్ పవర్ కంపెనీలతో ఒప్పందాలను టామ్‌కాం చేసుకోవాలని సీఎం సూచించారు. విదేశీ కంపెనీలతో టామ్‌కాం ఒప్పందం చేసుకోవడం ద్వారా అక్కడకు వెళ్లిన వారికి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చర్చలు జరపడానికి, వారికి న్యాయం చేయడానికి వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలు సేకరించి.. వారు పంపించే ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయాలని సీఎం సూచించారు. ఈ వ్యవహారాల పర్యవేక్షణకు టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని సీఎం తెలిపారు. ఉద్యోగార్థులకు లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇప్పించాలని సీఎం సూచించారు.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జర్మనీ, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలన్నారు. విదేశీ భాషలు నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని సీఎం అన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో రీలొకేటెడ్ చెట్లను నాటాలని సీఎం సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లే, బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందేవారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని, భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. ఏటీసీల్లో EV సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరమన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలని సీఎం సూచించారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, శక్తి కార్యదర్శి హరిచందన, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నిర్మలా కాంతి వెస్లీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




## మల్లాపూర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

* **ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్.. నగదు, బైకులు, సెల్‌ఫోన్లు స్వాధీనం**

**బాన్సువాడ, జూలై 31 (డిడి9 వార్త):**

బీర్కూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం మెరుపు దాడి నిర్వహించి ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు బీర్కూర్ ఎస్సై రాములు తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించగా, పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.12,410 నగదు, మూడు మోటార్‌సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, కానిస్టేబుళ్లు తిరుపతి, సంతు, భాను, శివ, హోంగార్డు మొగలయ్య పాల్గొన్నారు. ప్రజలు జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై రాములు సూచించారు.

## బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో నిర్లక్ష్యం..? ఫ్యాక్చర్ రోగికి వీల్‌చైర్ ఇవ్వలేదన్న ఆరోపణలు

* **తీవ్ర నొప్పితో వచ్చిన రోగికి కుటుంబ సభ్యులే ఆసరా.. ఆసుపత్రి సిబ్బందిపై బాధితుడి ఆవేదన**

**బాన్సువాడ, జూలై 31(డిడి9 వార్త):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంపై మరోసారి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిట్లం మండలం సిద్ధపూర్ గ్రామానికి చెందిన రమేష్ కాలు ఫ్యాక్చర్ కావడంతో తీవ్ర నొప్పితో చికిత్స కోసం శుక్రవారం ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే, నడవలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ ఆసుపత్రి సిబ్బంది వీల్‌చైర్ అందించలేదని బాధితుడు ఆరోపించారు. వీల్‌చైర్ అందుబాటులో లేకపోవడం లేదా సిబ్బంది స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులే రోగిని ఆసుపత్రిలో తీసుకెళ్లాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు అందాల్సిన ప్రాథమిక సౌకర్యాలు కూడా కల్పించకపోవడం ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. పేరుకు ఏరియా ఆసుపత్రిగా ఉన్నప్పటికీ కనీస సౌకర్యాలు సక్రమంగా అందడం లేదని రోగులు, వారి బంధువులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రి అధికారులు వెంటనే స్పందించి, ఘటనపై విచారణ చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని, నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## పోలీసుల పేరుతో బలవంతపు వసూళ్లు.. నిందితుడు అరెస్ట్ – రిమాండ్

- **డి డి 9 ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ**
- **కేసు సెటిల్ చేశానంటూ రూ.5 వేల వసూళ్లు**
- **బాధితులను బెదిరించిన నిందితుడు**
- **ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

**ఇచ్చోడ, జూలై 31 (ప్రతినిధి):**



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల పేరుతో డబ్బులు వసూలు చేసి, బలవంతపు వసూళ్లకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని ఇచ్చోడ ఎస్‌హెచ్ఓ కె. నరేష్ కుమార్ తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం.. రంజాన్‌పురా కాలనీకి చెందిన షేక్ రేహాన్, అతని స్నేహితులపై గతంలో నమోదైన ఒక పెట్టీ కేసు న్యాయస్థానంలో జరిమానా చెల్లించడంతో ముగిసింది. అనంతరం ఇచ్చోడకు చెందిన షేక్ ఆరిఫ్ తాను పోలీసులతో మాట్లాడి కేసును సెటిల్ చేశానని నమ్మించి, ఒక్కొక్కరి నుంచి రూ.1,000 చొప్పున మొత్తం రూ.5,000 బలవంతంగా వసూలు చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా ఈ విషయం ఎవరికి చెప్పినా చంపేస్తానని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు షేక్ ఆరిఫ్ నేరానికి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో అతడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు 15 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్‌హెచ్ఓ కె. నరేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పోలీసుల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా వసూలు చేయడానికి ప్రయత్నించినా నమ్మవద్దని, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

## దేశాయిపేట్ జడ్పీహెచ్ఎస్‌లో హరితహారం...

* **ప్రధానోపాధ్యాయురాలు నివేదిత సొంత ఖర్చులతో మొక్కల పంపిణీ**
* **పచ్చని భవిష్యత్తు కోసం మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**బాన్సువాడ, జూలై 31(డిడి9 వార్త):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం హరితహారం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నివేదిత తన సొంత ఖర్చులతో మొక్కలను అందజేసి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నివేదిత మాట్లాడుతూ, "మా పాఠశాలలో ప్రతి విద్యార్థి పర్యావరణ ప్రేమకు ప్రతీకగా నిలవాలన్నదే మా లక్ష్యం" అని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ రోజు నాటిన చిన్న మొక్కే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని ప్రకృతి, ఆరోగ్యకరమైన జీవనానికి బాటలు వేస్తుందని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతిపై ప్రేమ, బాధ్యత పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఆవరణ హరితశోభతో కళకళలాడేలా ప్రతి విద్యార్థి బాధ్యత తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు




## ఊర పండుగ వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

- **నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ**
- **ఖిల్లా నుంచి దుబ్బ వరకు ఊరేగింపు మార్గం క్షేత్రస్థాయి పరిశీలన**

**నిజామాబాద్ జిల్లా, జూలై 31 (డీడీ9 వార్త) :**

ఆషాఢ మాస ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ నగరంలో అత్యంత వైభవంగా నిర్వహించే చారిత్రాత్మక ఇందూరు ఊరపండుగ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తిచేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. రాబోయే ఆదివారం ఊరపండుగ ప్రధాన ఉత్సవాలు భారీ ఎత్తున జరగనున్న నేపథ్యంలో, సర్వసమాజ్ కమిటీ పెద్దలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగరానికి పెద్దసంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఖిల్లా ప్రాంగణంలోని అమ్మవార్ల గద్దెను సందర్శించి, భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటీ సభ్యుల సూచనల మేరకు చేపడుతున్న అదనపు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఖిల్లా ప్రాంతం నుంచి ప్రారంభమై దుబ్బ వరకు సాగే అమ్మవార్ల ప్రధాన ఊరేగింపు మార్గాన్ని అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆయన కాలినడకన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ... ఊరేగింపు మార్గంలో రోడ్ల మరమ్మతులు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి మరియు పారిశుధ్య పనులపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఉత్సవాల రోజున భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున, నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలన్నారు. ఇందూరు నగర సర్వసమాజ్ ఐక్యతకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే ఈ ఊరపండుగను నగర ప్రజలందరి సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ పెద్దలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీల్లో సేవల్లో అలసత్వం వద్దు

- **కిసాన్ నగర్ ఆసుపత్రిలో డీఎంహెచ్ఓ డా. రాజశ్రీ ఆకస్మిక తనిఖీ**
- **సీజనల్ వ్యాధులు, హెచ్ఐవీ వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక దృష్టికి ఆదేశం**

**నిజామాబాద్ జిల్లా, జూలై 31 (డీడీ9 వార్త) :**

వర్షాకాలం దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, విధుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని కిసాన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ విభాగం, ఫార్మసీ, ల్యాబ్‌లతో పాటు హెచ్ఐవీ వ్యాక్సినేషన్ సెంటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, పరీక్షల వివరాలు, రికార్డులను స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడారు. వర్షాల వల్ల విరేచనాలు, దోమల ద్వారా సంభవించే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆసుపత్రి ఓపీకి జ్వరంతో వచ్చే ప్రతి రోగికీ సమగ్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన రక్త పరీక్షలు చేయాలని సూచించారు. టీబీ లక్షణాలున్న వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి, వెంటనే కఫం పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. బాధితులకు క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేస్తూ మందులు ఇప్పించాలని ఆదేశించారు. 14 సంవత్సరాల వయస్సున్న బాలికలందరికీ 100 శాతం లక్ష్యంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని, ఇందుకోసం పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల సమన్వయంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఫార్మసీలో అవసరమైన అన్ని రకాల అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు ముగిసిన ఔషధాలు ఉండకూడదని హెచ్చరించారు. ల్యాబ్ పరీక్షల నివేదికలను వేగంగా, నాణ్యమైన ప్రమాణాలతో అందించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ క్లీనింగ్ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై చైతన్యం కల్పించాలని చెప్పారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే రోగాల నివారణ

**నిజామాబాద్ జిల్లా, జూలై 31 (డీడీ9 వార్త) :**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను అలవర్చుకోవాలని భీమ్‌గల్ మండలం జాగిర్యాల సర్పంచ్ గడల ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో 'ఫ్రైడేఫ్రైడే' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల వ్యాప్తి అడ్డుకట్టకు ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలోని పలు వీధులు, రోడ్లపై నిలిచి ఉన్న నీటి గుంటలను, బురద ప్రాంతాలను గ్రామ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇందులో భాగంగా రోడ్ల ఇరువైపులా నిలిచిన నీటి నిల్వల్లో దోమల లార్వాను నివారించేందుకు ఆయిల్ బాల్స్ వేశామని, బురదగా మారిన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించినట్లు వివరించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి బొబ్బలు, తొట్టెల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఖాళీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, కారోబార్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓసి 2 డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి కే అప్పగించాలని.. ఏఐటియూసి, సీపీఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకో

- **స్తంభించిన ట్రాఫిక్ __పోలీసుల జోక్యంతో ఆందోళన విరమణ.**

**మణుగూరు.జూలై 31(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి OC 2 డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి సంస్థ కు కేటాయించకపోతే ఊరుకునేది లేదనీ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అవసర మైతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతా మని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ,కార్య దర్శి కొరిమి రాజకుమార్, అదనపు డిప్యూటీ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య లు హెచ్చ రించారు. శుక్రవారం నాడు మణుగూరు ప్రధాన రహదారి మీద సిపిఐ కార్యాలయం ఎదుట సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐ టీయూసీ) సిపిఐ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున జెండాలు చేత పట్టుకొని సేవ్ మణుగూరు, "ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ సింగరేణి కే కేటాయించాలి" అనే నినాదంతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారి పై ఆందోళన నిర్వహించారు.

భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో మణుగూరు సిఐ నాగబాబు,ఎస్ఐ లు,పోలీసులు రాస్తారో కో జరిగే ప్రాంతానికి వచ్చి ఆందోళన విరమిం చాలని ట్రాఫిక్ విపరీతంగా జామ్ అయిందని చెప్పడంతో నాయకులు ససేమీరా అనడంతో పోలీసులు బలవంతంగా నాయకులను ప్రక్క కు లాగేశారు. దీంతో నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్యలు మాట్లాడుతూ, ఓసి 2 డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి కాకుండా జెన్కోకు అప్ప చెప్పాలని ప్రభుత్వం చూస్తుందని, దీనివలన సింగరేణి కార్మికులు పూర్తిస్థాయిలో నష్టపో యే ప్రమాదం ఉందని, సింగరేణి కేటాయిస్తే సింగరేణి ద్వారా జెన్కో కి బొగ్గు సప్లై చేసుకోవ చ్చని, దీనివలన కార్మికులకు ఉపయోగకరం గా ఉంటుందని ఈ ప్రాంతంలో డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి కి కేటాయిస్తే సింగరేణి 10 సంవత్స రాల మనుగడ కొనసాగుతుందని, దీని వలన ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ప్రాంతంలో ఉన్నటు వంటి సింగరేణి కార్మికులతో పాటు, కాంట్రాక్టు కార్మికులు ,లారీ ఓనర్స్ ,లారీ డ్రైవర్స్, గుమస్తా లు ,బొగ్గు ముఠా కార్మికులు ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు పదివేల కుటుంబాలు దీని మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, 51 శాతం రాష్ట్రంలో వాటా , కేంద్రంలో 49 శాతం వాటా ఉన్న సింగరేణి బ్లాక్ లను ఎందుకు దీనిని




ప్రైవేటు కు అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్నా రని, కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి ఇవ్వాళ సింగరేణి బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారమైన సింగరేణిని నేడు (బ్లాకులను) ప్రైవేటుపరం చేస్తే భవిష్యత్తు ప్రశ్నా ర్థకంగా మారుతుందని ముఖ్యమంత్రి దీనిపై దృష్టి సారించాలని ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణికి అప్పజెప్పాలని, జెన్కోకు అప్ప చెప్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుడతా మని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలనీ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రామ్ గోపాల్ , సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ,జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఎడారి రమేష్, సోందే కుటుంబరావు, సింగరేణి కాలరీస్ వర్క ర్స్ యూనియన్ నాయకులు రామ నరసయ్య, మేకల ఈశ్వర్, అదెర్ల సురేందర్, ఇమాముద్దీన్, శనిగరపూ కుమారస్వామి, ఆవుల నాగరాజు, సాయి, కిషోర్ బాబు, యాకూబ్ శివయ్య, సందీప్, కందిమల్ల రామయ్య,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శిలు తోట రమేష్, చింతల దశరథం, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, ఎస్ కే సర్వర్, ఎస్ డి ఓమర్, సర్పంచ్ చీడం ఉషారాణి ,ఉపసర్పంచ్ పులిగల రమేష్, బోలగాని సమ్మక్క, తేనేటి నారాయణ కొత్తపల్లి సీతారాములు మరియు యూనియన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# తెలంగాణ రక్షణ సేన. (టిఆర్ఎస్). తలమడుగు మండల కన్వీనర్ గా. నిమ్మల గజానన్

**ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ( డిడి9 వార్త ) జులై 31**

తెలంగాణ రక్షణ సేన పార్టీ. మండల కన్వీ నర్ గా. అర్లీ గ్రామానికి చెందిన. నిమ్మల గజానన్ ను నియమిస్తూ అధికారిక ఉత్త ర్వులు అందజేసిన. బోథ్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు

ఈ సందర్భంగా. బాపురావు రాథోడ్ మా ట్లాడుతూ నిమ్మల గజానన్ తండ్రి. నిమ్మల వెంకన్న. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి. 15 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో. రాథోడ్ బాపూరావు ఆధ్వర్యంలో. మచ్చలేని నాయ కునిగా. సేవలు అందించినందుకు గాను నేడు వారి సేవలకు ప్రతిఫలంగా. వారి యొక్క కుమారుడైన. నిమ్మల గజానను తెలంగాణ రక్షణ సేన పార్టీ. తలమడుగు మండల కన్వీనర్ గా నియమించుటకు సంతోషంగా ఉందని అన్నారు

పార్టీ సిద్ధాంతాలను. ప్రజల్లోకి తీసుకెళ్లి. పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేయాలని. రాథోడ్ బాపురావు గజాననకు సూచిస్తూ. శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా తలమడుగు మండల కన్వీనర్ గా నియామక పత్రం అందుకు న్న. నిమ్మల గజానన్ మాట్లాడుతూ తనపై



ఎనలేని విశ్వాసంతో. నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన. రాథోడ్ బాపురా వుకు నిమ్మల గజానన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపే తమే లక్ష్యంగా. పార్టీ సిద్ధాంతాలకు కట్టు బాట్లకు అనుగుణంగా నడుచుకుంటూ. మండలంలోని ప్రతి కార్యకర్తను ఉత్తేజప రుస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసు కెళ్తూ తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు. కల్వకుంట్ల కవిత. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి దేయంగా. బోథ్ నియోజకవర్గానికి రాథోడ్ బాపూరావు ఎమ్మెల్యే లక్ష్యంగా అను క్షణం. పార్టీ కోసం పని చేస్తానని. ఆయన తెలిపారు తెలంగాణ రక్షణ సేన పార్టీ మండల అధ్యక్షునిగా. నియమితులైన సం దర్భంగా. ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

# కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ.. లబ్ధిదారుల కుటుంబానికి ప్రభుత్వ చేయూత

**బీర్కూర్, జూలై 31 (డిడి9 వార్త):**

బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామాని కి చెందిన ఇందూరి అనసూయ, దేవదాస్ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోండ్ల రాజు లబ్ధిదారుల కు టుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగక రంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సందుల రవి, కాంగ్రెస్ నాయకులు ఇందూరి లక్ష్మణ్, బోయి లాలయ్య, పులికంటి హొన్నుగొండ, హట్కరి దశరథ్, మేత్రి నాగగొండ, బుజ్జిగొండ, గూడెం సాయిబాబు, బోయి సాయిలు, గాజుల గజేందర్, బసలింగప్ప, చాకలి సురేష్, శవలం శంకర్, నీరడి రాములు, బోయి చిన్నసాయిలు, కాదని లక్షప్ప తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు..

- **గ్రేస్ సొసైటీ సర్వీస్ సేవలకు అభినందనలు..**
- **600 మంది పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత..**

**జూలై31 డిడి9 వార్త వెంకటాపురం.**

గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమం ఘనంగా ని ర్వహించారు. టేకులబోరు, మంగవాయి, ముక్కునూరుపాలెం, రామచంద్రపురం, మొ ర్రవానిగూడెం, ఆలుబాక, బర్రెబొంద, ఏదిర గ్రామాల్లోని జి.ఎస్.ఎస్ చైల్డ్ కేర్ కేంద్రాల పరిధిలో సుమారు 600 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నో ట్ బుక్స్, పలకలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, చైల్డ్ కేర్ సెంటర్ ఇన్‌చార్జీలు, సంస్థ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో గ్రేస్ సర్వీస్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుం దని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ను నిరంతరం కొనసాగిస్తూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అండగా నిలుస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, ఇన్‌చార్జ్ రాయుడు సాధన, మొరం డేవిడ్, మొర్రవానిగూడెం రాయుడు జయరాజు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సంస్థ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొ న్నారు.



# తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం యావత్ తెలంగాణకే లోటు...

- **బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు..**

**జూలై31 డిడి 9 వార్త వెంకటాపురం.**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టిఆర్ఎస్ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వెం కటాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారి మరణం ఉమ్మడి వరంగల్ జిల్లాకే కాదు యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారు తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ప్రతీ క్షణం ప్రజల కోసమే పరితపించే నాయకుడు ఈ రోజు మన మధ్య లేకపోవడం అత్యంత బాధా కరమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. పెద్ది సుద ర్శన్ రెడ్డి గారి ఆకస్మిక మరణం తీవ్రంగా కల చివేసిందని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించా రు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశా రు. కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ది సుదర్శన్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పెద్ది సుదర్శన్ రెడ్డి గారి అకాల మరణం ఎంతో బాధాకరం..

- **మాజీ సహచర ఎమ్మెల్యే రేగా కాంతారావు.**

**మణుగూరు.జూలై 31(డి డి 9వార్త)**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ ఉద్యమ మలిదశలో ఎంతో చురుకైన పాత్ర పోషించి ఉద్యమ స్ఫూర్తితో పనిచేసిన సీనియర్ నాయకులు గౌరవనీయులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందడం ఎంతో బాధాకరం అని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ కాలం నుంచి బిఆ ర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆప్త మిత్రుడుగా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన ఆయన మరణం పార్టీకి,తెలంగాణా సమాజానికి తీరని లోటు అని ఆయన అన్నారు. వారి పవిత్ర ఆత్మకు



శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు, బంధు మి త్రులకు,అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి ని తెలియజేస్తూ ఈ విషాదాన్ని తట్టుకునే గుండె ధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నానని ఆయన తెలిపారు.

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి..

- **జలదిగ్బంధంలో ఏజెన్సీ గ్రామాలు..**
- **ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న గోదావరి .**
- **లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక..**

**జూలై31 డిడి9 వార్త వెంకటాపురం.**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం అతలాకు తలమైంది. గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం 19.36 మీటర్లకు చేరి డేంజర్ లెవెల్‌లో ప్రవ హిస్తున్నట్లు కేంద్ర జల సంఘం (CWC) అధి కారులు ప్రకటించారు.

గోదావరి ఉద్ధృతి నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికా రులు హెచ్చరించారు. నది పరివాహక ప్రాం తాల్లోని ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతా లకు తరలివెళ్లాలని సూచించారు.

భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.




వెంకటాపురం మండలంలోని పెంకవాగు, జిన్నులవాగు ఉధృతంగా ప్రవహించడంతో తిప్పాపురం, పెంకవాగు, కొత్తగుంపు, సీతా రాంపురం, ముత్తారం గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

అలాగే కుక్కతోగు వాగు, బోధపురం, పాత్ర పురం గ్రామం వద్ద బల్లకట్టు వాగులు పొంగిపొర్లడంతో వెంకటాపురం-భద్రాచ లం ప్రధాన రహదారిపై వరద నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా వరద ప్రాంతాల్లో ప్ర యాణాలు చేయవద్దని సూచిస్తున్నారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటిం చాలని విజ్ఞప్తి చేసింది.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్. పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారి పైన వచ్చిన అసత్య ఆరోపణ ను ఖండించిన బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం...

- **రేగా కాంతారావు గారి పైన రాజకీయంగా,ధైర్యం గా ఎధురుకోనలేక రాజకీయ కుట్ర....**

**అశ్వరావుపేట:జూలై 31(డిడి 9 వార్త)**

దమ్మపేట మండల కేంద్రం లో బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం మట్లాడుతు మాజీ ప్రభుత్వ వీప్ ,బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గారి పైన పంజా గుట్ట పోలీస్ స్టేషన్ లో లైంగిక వేధింపులు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండి ంచారు...రేగా కాంతారావు ప్రతి ఆడబిడ్డ ను అక్క చెల్లి అని తన సొంత సోదరి ల భావించే రేగా గారి పైన వచ్చిన ఆరోపణల అసత్యం అని సోయం వీరభద్రం అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో బి.ఆర్.ఎస్ పార్టీతరుపున రైతాంగం మరియు ప్రజా సమస్యలపై నిత్యం ప్రజల పక్షాన కార్యక్ర మాలలో చురుక్కుగా పాల్గొంటున్న రేగా కాంతారావు గారినీ రాజకీయంగా ఎధు



రుక్కోనలేక ,దిగుజారుడు రాజకీయాలు సిగ్గుచెటు అని అన్నారు...ఒక ఆదివాసి నాయకుడు రాజకీయంగా ఎదుగుదలను చూసి ఓర్వలేని వారే ఇటు వంటి చర్యలకి పాల్పడా తరు అని అన్నారు.. వచ్చిన అసత్య ఆరోపణలను చట్టపరమైన పద్ధతులు లో ఎధురుక్కోని మళ్ళీ కడిగిన ముత్యంలా బయటకు రేగా కాంతారావు గారు వస్తారు అని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం అన్నారు...

# మున్సిపల్ కార్మికులకు రెన్ కోర్ట్స్ పంపిణి... మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజని రవీందర్ గౌడ్

**తూప్రాన్ జులై 31 డిడి9 వార్త**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ లో వర్షాకాలం వర్షాలు కురుస్తున్న సంద ర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్మికుల సంక్షేమం మరియు సేఫ్టీ కొరకు రేయిన్ కోట్స్ మరియు సేఫ్టీ కిట్లను కార్మికులకు అందచేసిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బొంది రజిని రవీందర్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ చైర్ పర్సన్ మా ట్లాడుతు.. పట్టణం లో వర్షంలో సైతం పరి సరాలు పరిశుభ్రం చేస్తూ దోమలు నివారణ ఎప్పటికప్పుడు చెత్తను తొలిగిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాపాడుతు న్నారని ఆమె అన్నారు ఉదయం ఈ కార్య క్రమం లో కౌన్సిలర్లు సత్య లింగం, దుర్గం నగేష్, చెలిమెల రాములు,బొడ్డు రాధా కుమారి శ్రీనివాస్,ఐలేష్ యాదవ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు





## 32 లక్షల చికిత్స కోసం పోరాడుతున్న చిన్నారి జాహ్నవి...

- చేయూత ఫౌండేషన్ రూ.3,000 ఆర్థిక సాయం
- దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి..

**జూలై 31డిడి 9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన ఏడేళ్ల చిన్నారి గుండారపు జాహ్నవి అరుదైన వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో పోరాడుతోంది. ఈ విషయం తెలుసుకున్న చేయూత ఫౌండేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి బోట లక్ష్మణ్ మరియు విజయ్ సూర్య ఆధ్వర్యంలో రూ.3,000 ఆర్థిక సహాయాన్ని చిన్నారి కుటుంబానికి అందజేశారు.

వైద్యుల సూచనల ప్రకారం చిన్నారి పూర్తి చికిత్సకు సుమారు రూ.32 లక్షలు వరకు ఖర్చవుతుందని తెలిపారు. చిన్నారి తండ్రి గుండారపు రాజేష్ నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో అంత పెద్ద మొత్తాన్ని భరించే పరిస్థితి లేదు.

ఈ నేపథ్యంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, సేవా సంస్థలు, ప్రజా ప్రతినిధులు మరియు మానవతా దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత ఆర్థిక సహాయం అందించి చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.


"మనందరం కలిసి చిన్న సహాయం చేసినా ఒక చిన్నారి జీవితాన్ని కాపాడగలం. మానవత్వమే మహోన్నతమైన సేవ" అని చేయూత ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ సూర్య, సచ్చేంద్ర, బోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి

- విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలి
- మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య

**బోనకల్,జూలై 31,(డీ డీ 9 వార్త):**

కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు ,ఈ తనిఖీలో భాగంగా 6వ తరగతి విద్యార్థులకు ఎఫ్ఏ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో స్టోర్ రూమ్ ను మరియు స్టాక్ రూమ్ లో రికార్డ్స్ పరిశీలించి విద్యార్థులకు అందించబడుతున్న సౌకర్యలను ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకొన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేసారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు,ఎల్ఐపి బేస్డ్ బోధనతో నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య ను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు.




## కూల్చివేతల పర్వం కాదు నిర్మాణాల పర్వం కావాలి.

- బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి.

**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 1:**

రామగుండంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ఎమ్మెల్యే ఎన్నికై మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా, ఎక్కడ చూసినా నిర్మాణాలు కాదు... కూల్చివేతలే కనిపిస్తున్నాయి అన్నారు బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..తిలక్‌నగర్‌లో ఉన్న దుకాణాలను కూల్చివేసి, లబ్ధిదారుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి నిర్మాణాలు చేపడతామని చెప్పినా, ఇప్పటికీ పూర్తి స్థాయిలో పనులు జరగలేదన్నారు. మధ్యలో ఎక్కడ లోపం జరిగిందో తెలియదు కానీ,ఇప్పుడు సింగరేణి అధికారులు వచ్చి నిర్మాణం చేపట్టిన సెటర్లు వారు కూలగొట్టడం జరిగిందని, సింగరేణి అధికారులని తప్పుతోవ పట్టిస్తూ ప్రజల సొమ్మును, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారా అనే అనుమానం కలుగుతోంది అన్నారు... ఎమ్మెల్యేకు ప్రజల జీవితాలపై బాధ్యత ఉందా? లేక కూల్చివేతలే పరిపాలన అని భావిస్తున్నారా? దుకాణాలు కూల్చివేస్తే, ప్రజల ఉపాధి రోడ్డున పడితే,అడిగేవారు ఎవరూ లేరని అనుకోవడం సరికాదు అన్నారు...మేము స్పష్టంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు, మీరు కూల్చేది కేవలం భవనాలు కాదు ప్రజల విశ్వాసం అన్నారు ,ఇది ఇలాగే కొనసాగితే రామగుండంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ సామ్రాజ్యమే కూలిపోతుంది అన్నారు..ఈరోజు ప్రజాప్రతినిధులకు కుర్చీలు లేక అధికారులని నిలదీసే పరిస్థితి వచ్చిందన్నారు... ఎమ్మెల్యే మీదికి ఎదురు తిరగడానికి కార్పొరేటర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు....

రామగుండం ప్రజలకు వారు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామనీ ఉద్యమాలకు, పోరాటాలకు పేరుగాంచిన ఈ నేలలో మన చైతన్యం ఎక్కడికి పోయింది అని నిలదీశారు..

ఇలా రెండు నుండి మూడు వేల కుటుంబాలు రోడ్డున పడినా మనం మౌనంగా ఉండాలా..? రండి... కదలి రండి... ప్రశ్నించండి అంటూ.... ఈరోజు మౌనంగా ఉంటే రేపు ఈ కూల్చివేతల పర్వం ప్రతి ప్రాంతానికీ విస్తరిస్తుంది అని, దీనిని అడ్డుకోవాలంటే ప్రజలంతా చైతన్యవంతులై ముందుకు రావాలి అనిపిలుపునిచ్చారు. అవసరమైతే పోరాడాలి, రోడ్డెక్కాలి, ప్రజాస్వామ్యబద్ధంగా తమ స్వరం వినిపించాలి అని తెలియజేశారు.ఎమ్మెల్యేకు కూడా స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాం అని సామాన్య ప్రజల జీవితాలతో ఆటలాడడం మానుకోవాలని హెచ్చరించారు..

లేకపోతే ప్రజల తరపున ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం అనిహెచ్చరించారు.అధికారులను కూడా కోరుతూ... ఇక్కడ నష్టపోయిన లబ్ధిదారులు, బాధితుల అందరికీ వెంటనే న్యాయం చేయాలని, వారికి హామీ ఇచ్చిన నిర్మాణాలను ఆలస్యం లేకుండా పూర్తి చేసి అప్పగించాలనికోరారు...ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సులువలక్ష్మీ నరసయ్య మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య,జక్కుల పద్మ,బూడిద హర్ష,ఆకునూరి తిరుమల,వీరబోయిన శ్రీనివాస్,కుర్ర రాజేందర్, పంగ రవి, జక్కుల ప్రవీణ్,కొట్టె నరేష్,హనుమాన్ల వెంకటేష్, మీస వికాస్,తిరుపతి,అరవింద్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు...



# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- లక్ష్య సాధనలో విఫలమైన కంపెనీలపై కఠిన చర్యలు తప్పవు
- ఇప్పటికే కంపెనీలకు పలుమార్లు నోటీసులు
- పురోగతి లేని కంపెనీలను తొలగించడానికైనా ప్రభుత్వం సిద్ధం.
- 85 వేల ఎకరాల లక్ష్యంలో ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాలే.. కంపెనీల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి
- రైతులు ముందుకొస్తుంటే కంపెనీలు వెనుకబడటం ఆమోదయోగ్యం కాదు
- మొక్కల కొరతకు అవకాశం ఇవ్వొద్దు.. అవసరమైతే ఇతర కంపెనీల నుంచి కొనుగోలు చేయాలి
- ఆయిల్ ఫెడ్‌కూ మినహాయింపు లేదు.. పనితీరు లేకుంటే జిల్లాలు తగ్గిస్తాం
- నిర్మాణంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లు వేగంగా పూర్తి చేయాలి
- ప్రతి రైతుకు సకాలంలో మొక్కలు, క్షేత్రస్థాయిలో సాంకేతిక సహాయం అందాలి

**హైదరాబాద్:జూలై 31 (డిడి 9 వార్త)**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న ఆయిల్ పామ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ శ్రీ కె. సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు.

శుక్రవారం సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సెక్రటరీ శ్రీ కె. సురేంద్ర మోహన్, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ ఏడాది రాష్ట్రంలో 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాలలో మాత్రమే సాగు నమోదైందని, అంటే లక్ష్యంలో సుమారు 20 శాతం మాత్రమే పురోగతి సాధించడంపై అత్యంత నిరాశ కలిగించే విషయమని అన్నారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ కంపెనీలలో ఆశించిన స్థాయిలో చిత్తశుద్ధి కనిపించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రభుత్వం తరఫున ఇప్పటికే పలుమార్లు కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, ఆయిల్ పామ్ విస్తరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కంపెనీల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మంత్రి అన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న సమయంలో కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

**పలుమార్లు నోటీసులు ఇచ్చినా తీరు మారని కంపెనీలు**

పనితీరు సరిగా లేని కంపెనీలకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న లోహియా కంపెనీకి, గద్వాల, నారాయణపేట, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫెడ్‌కు నాలుగు సార్లు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న తిరుమల కంపెనీకి, భూపాలపల్లి, ములుగు, వనపర్తి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రియూనిక్ కంపెనీకి, హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పనిచేస్తున్న రామ్ చరణ్ కంపెనీకి మూడు సార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోద్రెజ్ కంపెనీకి రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే విశ్వతేజ్ కంపెనీకి ఐదు సార్లు, కేన్ బయో కంపెనీకి ఆరు సార్లు, పతంజలి కంపెనీకి ఆరు సార్లు, మ్యాట్రిక్స్ కంపెనీకి ఐదు సార్లు, సువేన్ ఆగ్రో కంపెనీకి మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కంపెనీలలో ఆశించిన మార్పు కనిపించలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.



**పనితీరు లేకుంటే జిల్లాల పరిధి తగ్గింపు**

పతంజలి, లోహియా, కేన్ బయో, మ్యాట్రిక్స్ కంపెనీల పరిధిలోని కొన్ని జిల్లాలను గతంలోనే తొలగించి ఇతర కంపెనీలకు అప్పగించినప్పటికీ, కంపెనీలు ఇంకా బాధ్యతాయుతమైన వైఖరి కనిపించడంలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్య సాధనలో వెనుకబడిన ఏ కంపెనీ అయినా వారి పరిధిలోని జిల్లాలను తగ్గించడానికైనా లేక పూర్తిగా తొలగించడానికైనా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని, అలాగే మెరుగైన పనితీరు కనబరిచే కంపెనీలకు మరికొన్ని జిల్లాలను అప్పగించే ఆలోచనకు ప్రభుత్వం సిద్ధం ఉందని అన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదని, పనుల్లో పురోగతి లేకుంటే ఆ సంస్థ పరిధిలోని జిల్లాలను కూడా ఇతర సంస్థలకు లేక కొత్త సంస్థలకు అప్పగించే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**మొక్కల కొరత ఉండకూడదు**

సమావేశంలో మొక్కల లభ్యతపై కూడా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆగస్టు నెలలో మొక్కల కొరత ఎదురయ్యే అవకాశం ఉన్న కంపెనీలు ముందస్తుగా ఇతర కంపెనీల నుంచి మొక్కలను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

రైతు మొక్కలు కోరిన వెంటనే అందించే స్థాయిలో ప్రతి కంపెనీ సిద్ధంగా ఉండాలని సూచించారు. మొక్కల లభ్యత పేరుతో ఒక్క రైతు కూడా వేచి చూడాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు.

**రైతులకు క్షేత్రస్థాయిలో పూర్తి సహకారం అందించాలి**

కంపెనీల ఫీల్డ్ సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణ తదితర అంశాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని కంపెనీల ప్రతినిధులకు సూచించారు.

**ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం వేగవంతం చేయాలి**

యూనిట్ల ఏర్పాటులో జాప్యం కూడా ప్రభుత్వం సహించదని, ఇప్పటికే కావాల్సింత సమయం కంపెనీలకు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యూనిట్లు త్వరగా అందుబాటులోకి వస్తే రైతులకు రవాణా భారం తగ్గడంతో పాటు పంటకు సకాలంలో ప్రాసెసింగ్ సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, రైతులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కంపెనీలకు సూచించారు.

## వీ బీ జీ రామ్ జీ ఉద్యోగుల పెన్ డౌన్

**చర్ల, జూలై 31 (డిడి 9 వార్త )**

చర్ల మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేసే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీ.బీజీరామ్‌జీ) ఉద్యోగులు పెన్ డౌన్ ఆందోళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్ల ఎంపీడీవో కనపర్తి ఈదయ్య కు వినతి పత్రం అందజేశారు.ఈ శాఖలో పనిచేస్తున్న వీ బీజీరామ్‌జీ ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్ అయిన పే స్కేల్ అమలు కోసం శుక్రవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆందోళనను చేపట్టారు. వీ బీజీ రామ్‌జీ ఉద్యోగులు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు పే స్కేల్ అమలు కాకపోవడం, వేతనాలు చెల్లించకపోవడం, క్యాడర్ స్ట్రెంత్ ఖరారు, పదోన్నతులు, బదిలీలు ఇతర న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించకపోవడంపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పే స్కేల్ అమలుపై సానుకూల ప్రకటన చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఆ ప్రకటన అమలులోకి రాలేదని ఉద్యోగులు చెబుతున్నారు. ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో, ఉద్యోగులు ప్రజాస్వామ్యబద్ధంగా పెన్‌డౌన్ ఆందోళన చేపట్టినట్లు జేఏసీ( జాయింట్ యాక్షన్ కమిటీ) తెలిపింది. వీ బీ జీ రామ్ జీ ఉద్యోగుల న్యాయమైన పే స్కేల్ డిమాండ్‌ను వెంటనే అమలు చేసి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని జేఏసీ కోరింది. ఈ కార్యక్రమంలో ఉర్సు సాంబశివ రావు ఏపీఓ, మద్దూరి నాగరాజు సీఓ, జి. బాలకృష్ణ టిఏ, జి. ఉమామహేశ్వరరావు టిఏ, పి.బాలరాజు టిఏ తదితరులు పాల్గొన్నారు.






## గ్రామ ప్రజలకు హక్కులు,సంక్షేమ పథకాలు చట్టాలపై అవగాహన సదస్సు

- పాల్గొన్న డిప్యూటీ తాహసిల్దార్ అజ్మీర లక్ష్మణ్

**బోనకల్,జూలై 31, (డీడీ9 వార్త):**

మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఎస్సీ కాలనీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ మంద కరుణ సమక్షంలో కులాల షెడ్యూల్, తెగలు (ఎస్టీ) హక్కులు, సంక్షేమ పథకాలు చట్టాలపై జిల్లా కలెక్టర్ దివాకర ,టిఎస్ షెడ్యూల్ కులాల అధికారి జ్యోతి ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ మండల షెడ్యూల్ కులాల అధికారి వెంకట్, మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతలు, కుల ధ్రువీకరణ పత్రాల ప్రాముఖ్యత, ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం అమలు, వివక్షకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు సమాచారం నమ్మకుండా అధికారులను సంప్రదించాలని సూచించారు. సదస్సులో ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, కులాల షెడ్యూల్‌కు సంబంధించిన పలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె మురళి, జిపిఓ సుజాత ,వార్డ్ మెంబర్ ముత్తారపు రవి, మాజీ సర్పంచ్ కొమ్ము. కమలమ్మ, కళ్యాణపు నాగేశ్వర రావు, కంచర్ల బాబు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## అంధకారం నుండి రక్షించినందుకు మేయర్ కి కృతజ్ఞతలు.

**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 1:**

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని నలభై ఎనిమిదవ డివిజన్, ఆర్టీసీ కాలనీలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదం కారణంగా రాత్రంతా అంధకారం అలుముకుంది.

స్థానికంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో లేకపోవడంతో, రామగుండం మేయర్ మహంకాళి స్వామి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పెద్దపల్లి నుండి రాత్రికి రాత్రే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను రప్పించారు. స్వయంగా రాత్రి ఒంటిగంట వరకు పనులను పర్యవేక్షించి, విద్యుత్ పునరుద్ధరణ జరిగేలా చూశారు.

ఈ త్వరితగతిన స్పందించి సమస్యను పరిష్కరించిన మేయర్ మహంకాళి స్వామి కి, విద్యుత్ శాఖ అధికారులకు ఆర్టీసీ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కన్నం సదానందం,పత్తి రాఘవ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




# అక్షర యోధులు...

- శిక్షణ తరగతుల్లో ఆర్పీల నిబద్ధత
- యాక్టివిటీ బేస్డ్ శిక్షణతో సత్ఫలితాలు
- ఉత్సాహంగా పాల్గొంటున్న ఉపాధ్యాయులు

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ జరుగుతుంది. తెలుగు, ఆంగ్లము, గణితము సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ కరుణాకర్ ల ఆధ్వర్యంలో వృత్యంతర శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో సుశిక్షితులైన ఆర్పీలు ఉపాధ్యాయులకు ఇంటిగ్రేటెడ్ రెమిడీయేషన్ పై బోధిస్తున్నారు. ఆర్పిలు యాక్టివిటీ బేస్డ్ బోధనతో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొంటున్నారు. తెలుగు సబ్జెక్టు రజిత, ఇంగ్లీషు సునంద, శ్రీనివాసులు బోధిస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో బోధన పిన్ టూ పిన్ ఉంటుండడంతో ఉపాధ్యాయులు సంతృప్తి చెందుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బోధనలోని మెలకువలను ఆర్పీలు పకడ్బందీగా బోధిస్తున్నారు. సుశిక్షితులైన ఈ ఆర్పీలు ఉపాధ్యాయులను అక్షర యోధులుగా తీర్చిదిద్దుతుండడంతో పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు రానున్నాయి.







# మన పల్లెల ప్రగతే నా ఆశయం ప్రజా సంక్షేమమే నా ధ్యేయం..

- **గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడమే నా ప్రథమ కర్తవ్యం!"— ఎమ్మెల్యే జారే***

**అశ్వరావుపేట:జులై31 (డిడి 9 వార్త)**

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

మొదటిగా జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలోని కొడిశల గూడెం, జగ్గారం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. అనంతరం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బోగి సారథ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కును అందజేశారు.

అదేవిధంగా, శ్రీరాంపురంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులతో పాటు వాటి నాణ్యతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొండివర్రె గ్రామంలో నిర్మిస్తున్న VO భవన నిర్మాణ పనులను, అలాగే పాత చీపురుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన VO భవనాన్ని పరిశీలించారు.

విద్యా రంగానికి ప్రాధాన్యమిస్తూ, నాగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల విద్య, మౌలిక సదుపాయాలు మరియు విద్యా పురోగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాగుపల్లి ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గారు, మల్కారం పంచాయతీ పరిధిలోని గుత్తావారిగూడెం గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించారు.

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దిశేటి సత్యప్రసాద్ , జిల్లా నాయకులు వాసం శ్రీను ,మాజీ సర్పంచ మడకం రాజేష్ ,సర్పంచులు జగ్గారం సర్పంచ వంక జానికి రాముడు, అకంపాలెం సర్పంచ గురిమూర్తి , శ్రీరాంపురం సర్పంచ K రాజశేఖర్ ,నాగుపల్లి ఉప సర్పంచ్ కుంపటి వేణు, మారేపగూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర రావు,





యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ ,పీఆర్ డీఈ శ్రీధర్ ,పిఆర్ ఏఈ ఝుంకీలాల్ ,మరియు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు...



# విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన తీన్మార్ మల్లన్న

**జనగామ, జూలై 31:**



విద్యార్థుల స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా రంగ సమస్యలపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జనగామలో నిర్వహించిన బీసీ బహుజన విద్యార్థి యువ చైతన్య సభలో ఆయన మాట్లాడుతూ, శానిటరీ ప్యాడ్ల పథకం నిధులు, విద్యార్థుల స్కాలర్షిప్ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. విద్యార్థులకు అందాల్సిన హక్కులు, 'రైట్ టు ఎడ్యుకేషన్' చట్టాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేయడం లేదన్నారు. జనగామలో విద్యా రంగం రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లిందని ఆరోపించిన ఆయన, ఉచిత విద్య కోసం తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున జనగామ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ భిక్షపతిని ప్రకటించారు. అనంతరం పట్టణంలోని 5, 13వ వార్డుల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీమలాగూడెం 6వ వార్డులో బురద రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన.

**గుండాల జూలై 31 (డి డి 9వార్త).**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం లింగగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీమలాగూడెం గ్రామం 6వ వార్డులో రహదారి అధ్వాన్నంగా మారడంతో స్థానిక గ్రామస్తులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి పూర్తిగా బురదమయంగా మారి, అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది. రహదారిపై భారీగా నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామ మహిళలు, యువకులు బురద రోడ్డులోనే వరి నాట్లు వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఇతర వాహనాలు గ్రామంలోకి రావడం కూడా కష్టంగా మారిందని, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు, రైతులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి, ప్రజలకు రాకపోకలకు అనువుగా మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.







# ఎన్ హెచ్ 563 రహదారి పై పొంచివున్న ప్రమాదం

- **జగిత్యాల – కరీంనగర్ జాతీయ రహదారి పై ఏర్పడిన గుంత.**

**కొడిమ్యాల డిడి9 వార్త**

జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారి (ఎన్హెచ్563) పూడూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.డ్రైనేజీ కాలువపై నిర్మించిన రహదారి ఒకవైపు పూర్తిగా దెబ్బ తిని కుంగిపోయింది.దీనివలన ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే మార్గంలో నిత్యం భారీ వాహనాలు సంచరిస్తుండటంతో ప్రమాద ముప్పు మరింత పెరిగే అవకాశం ఉంది.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీ కాలువ ఉప్పొంగి రోడ్డుపైకి అదేవిధంగా సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి మురుగునీరు చేరుతోంది.ప్రధాన సమస్య డ్రైనేజీ లో పేరుకు పోయిన వ్యర్థాలు,పైపు లైన్ ఉండటం వల్ల నీరు నిల్వ ఉండి బయటికి సరిగ్గా పోవడం లేదు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీని శుభ్రపరచడంతో పాటు దెబ్బతిన్న రహదారిని అత్యవసరంగా మరమ్మతు చేసి ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పగటిపూట దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్

- **సుమారు రూ.15 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం.. డిఎస్పీ నరేందర్ గౌడ్**

**తూప్రాన్ డిడి9 వార్త**

మెదక్ జిల్లా శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో జరిగిన దొంగతనం కేసును శివ్వం పేట్ పోలీసులు ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన్నట్లు తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ వెల్లడించారు నిందితుని వద్ద నుండి భారీగా బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

కేసు వివరాలు:ఈ నెల 29072026 నాడు పగటి సమయంలో పిల్లుట్ల గ్రామానికి చెందిన బబ్బురి శ్రీశైలం ఇంట్లో తాళం వేసుకొని పొలం వద్దకు వెళ్లగా ఎవరు లేని సమయం చూసి, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపుల తాళాలు తీసి లోపలికి ప్రవేశించారు. రూముల్లో ఉన్న బీరువాలను పగులగొట్టి, అందులో ఉన్న సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు, 99 తులాల వెండి వస్తువులు మరియు కొంత నగదును దొంగిలించి పరారయ్యారు. బాధితుడు బబ్బురి శ్రీశైలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివ్వం పేట సబ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తు మరియు నిందితుడి అరెస్ట్: కేసు దర్యాప్తులో భాగంగా, గతంలో నేర చరిత్ర ఉన్న అనుమానితులపై నిఘా ఉంచిన పోలీసులు పిల్లుట్ల గ్రామానికి చెందిన బబ్బురి గోపాల్ (తండ్రి: రాములు, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: కూలి) ను అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో నిందితుడు మద్యం, జల్సాలకు అలవాటుపడి డబ్బులు సరిపోక సులభంగా డబ్బు సంపాదించడం కోసం ఈ దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. శ్రీశైలం ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి, పగటిపూట లోపలికి చొరబడి దొంగతనం చేసినట్లు అంగీకరించాడు.స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు:బంగారు ఆభరణాలు (మొత్తం సుమారు 96.35 గ్రాములు

బంగారు గెంటీలు - 22 గ్రాములు

బంగారు కమ్మలు - 6.6 గ్రాములు

బంగారు గుండ్లు - 46 గ్రాములు

బంగారు కమ్మ బుట్టాలు (మాటీలతో కలిపి) - 16.75 గ్రాములు

బంగారు వంకీ - 5 గ్రాములు

వెండి వస్తువులు మొత్తం సుమారు 721 గ్రాములు

ఒక జత వెండి పట్టగొలుసులు - 239 గ్రాములు

ఒక జత వెండి పట్టగొలుసులు - 238 గ్రాములు

వెండి మట్టెలు - 78 గ్రాములువెండి కడెం - 44 గ్రాములు

వెండి కత్తి బిళ్ళ గొలుసు - 31 గ్రాములు వెండి బిళ్ళ - 99 గ్రాములు

ఇతరములు

స్మార్ట్ ఫోన్ - 1

నగదు - ₹2,500/

కేసును వేగవంతంగా ఛేదించి సొత్తును స్వాధీనం చేసుకున్న తూప్రాన్ సిఐ వెంకట రాజా గౌడ్, శివ్వం పేట్ ఎస్ ఐ మధుకర్ రెడ్డి మరియు సిబ్బంది అయిన గోవర్ధన్, వెంకట్, కృష్ణ, మహేందర్, శేఖర్ గట్టేష్ లను తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అభినందించారు నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలిస్తునట్లు డిస్పి నరేందర్ గౌడ్ తెలిపారు





# డీజిల్ ఆటో సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో జీవన్ రెడ్డి..

- **ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని హామీ..**

**జగిత్యాల టౌన్,డిడి9 వార్త**

జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన డీజిల్ ఆటో సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీజిల్ ఆటో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ద్యావర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాషాతో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, జగిత్యాల ఆటో యూనియన్ సభ్యులతో తనకు దశాబ్దాల అనుబంధం ఉందని చెప్పారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ మంచి నిర్ణయమని పేర్కొంటూనే, ఆటో కార్మికుల జీవనోపాధిపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఫిట్‌నెస్, బీమా వంటి సంక్షేమ సౌకర్యాలు ప్రభుత్వం అందించాలని కోరారు.

లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లు తన దృష్టికి వస్తే లైసెన్స్ పొందేందుకు అవసరమైన సహాయం చేస్తానని తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.



# చేర్యాలలో పెద్దమ్మ గడ్డ అంగన్‌వాడీ సెంటర్ టు లో సందడిగా సెక్టార్ మీటింగ్

- **ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు పెట్టుకున్న అంగన్‌వాడీ టీచర్లు**

**చేర్యాల, డిడి9 వార్త:**

చేర్యాల పట్టణంలోని అంగన్‌వాడీ 2 సెంటర్‌లో సెక్టార్ మీటింగ్ సందర్భంగా ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అంగన్‌వాడీ టీచర్లు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు పరస్పరం గోరింటాకు పెట్టుకుని ఆషాఢ మాస విశిష్టతను చాటారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, సీఆర్పీ సప్న పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది.



# ఆగస్టు 3న గుండాల మండల జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయండి.

- **సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ కొమరం శాంతన్న పిలుపు.**

**గుండాల జూలై 31 (డిడి 9వార్త).**

గుండాల మండల కేంద్రంలో ఆగస్టు 3వ తేదీన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మండల జనరల్ బాడీ సమావేశాన్ని మండల ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ కొమరం శాంతన్న పిలుపునిచ్చారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గుమ్మడి నరసయ్య మరియు చంద్ర అరుణ హాజరుకానున్నారు. ప్రస్తుత దేశ రాజకీయ, సామాజిక పరిస్థితులు, ప్రజా సమస్యలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కులపై జరుగుతున్న దాడులు, ప్రజలపై పడుతున్న భారాలు వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.

దేశంలో పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రశ్నించే గొంతుకలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వివిధ శాఖల్లో అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న మండల జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ - ప్రజా పంథా గుండాల మండల కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.



# రుతురాజ్, పటీదార్లకు ఘోర పరాభవం.. రికార్డులు ఉన్నా కనీసం కనుచూపు మేరలో కూడా లేరు..

**డిడి9 వార్త:**

భారత క్రికెట్ జట్టు తన తదుపరి పర్యటనలో భాగంగా ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ (BCCI) 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించింది. ఇందులో సారాంశ్ జైన్‌కు తొలిసారి అవకాశం దక్కగా, మిగిలిన జట్టులో పాత ముఖాలే కనిపిస్తున్నాయి. ఆగస్టు 15 నుంచి 19 వరకు గాల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో మొదటి టెస్ట్, ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబోలో రెండో టెస్ట్ జరగనున్నాయి. దీనికి ముందు ఆగస్టు 7 నుంచి భారత జట్టు నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది.

అయితే ఈ ఎంపికలో ఐదుగురు ప్రముఖ ఆటగాళ్లకు చోటు దక్కకపోవడం చర్చనీయాంశమైంది. సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పేరు ఈ జాబితాలో లేకపోవడంతో ఆయన అంతర్జాతీయ కెరీర్ ముగిసిందనే విశ్లేషణలు వస్తున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత నుంచి జట్టుకు దూరంగా ఉన్న షమీ, రంజీల్లో రాణిస్తున్నప్పటికీ సెలెక్టర్లు ఆయన వైపు మొగ్గు చూపలేదు. అలాగే రెడ్ బాల్ క్రికెట్‌లో మంచి రికార్డు ఉన్న రుతురాజ్ గైక్వాడ్, రజత్ పటీదార్‌లకు కూడా నిరాశే ఎదురైంది. రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన జమ్మూ కాశ్మీర్ పేసర్ ఆకిబ్ నబీ డార్‌ను ఎంపిక చేయలేదు. ఇక గతంలో ఫిట్‌నెస్ సాధించి బరువు తగ్గిన సర్ఫరాజ్ ఖాన్‌ను మళ్లీ పక్కన పెట్టారు.



సెలెక్టర్లు ప్రకటించిన ఈ టెస్ట్ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపడతారు. జట్టులో యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్ సభ్యులుగా ఉన్నారు. వాషింగ్టన్ సుందర్ మొదటి టెస్ట్‌కు అందుబాటులో లేరని బీసీసీఐ స్పష్టం చేసింది. అంతేకాకుండా సాయి సుదర్శన్, జస్ప్రీత్ బుమ్రాలు తుది జట్టులో ఆడటం అనేది బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE) ఇచ్చే ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికే బుమ్రా ఫట్ నెస్ సాధించినట్లు వార్తలు కూడా వస్తున్నాయి. తుది జట్టులో బుమ్రా ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# CSKకు కోలుకోలేని దెబ్బ.. ఒకేసారి మూడు జట్లకు రాజీనామా.. అతడికే జట్టు బాధ్యతలు..

**డిడి9 వార్త :**

చెన్నై సూపర్ కింగ్స్ (CSK) హెడ్ కోచ్ పదవికి స్టీఫన్ ఫ్లెమింగ్ రాజీనామా చేశారు. ఆయన సిఎస్కేకి చెందిన ఇతర ఫ్రాంచైజీలైన సౌతాఫ్రికా టీ20 లీగ్ (SA20) లోని 'జోబర్గ్ సూపర్ కింగ్స్' (JSK), మేజర్ లీగ్ క్రికెట్ (MLC) లోని 'టెక్సాస్ సూపర్ కింగ్స్' హెడ్ కోచ్ బాధ్యతల నుంచి కూడా తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో జోబర్గ్ సూపర్ కింగ్స్ తమ కొత్త హెడ్ కోచ్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత భారీ సిక్స్ బాదిన సౌతాఫ్రికా మాజీ ఆల్ రౌండర్ అల్బీ మోర్కెల్‌ను జోబర్గ్ సూపర్ కింగ్స్ హెడ్ కోచ్‌గా నియమించారు.

సూపర్ కింగ్స్ కుటుంబంతో సుదీర్ఘ అనుబంధం ఉన్న అల్బీ మోర్కెల్, జట్టుకు మొదటి SA20 టైటిల్ అందించే లక్ష్యంతో ఈ కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. గత నాలుగు సీజన్లుగా కోచ్‌గా వ్యవహరించిన ఫ్లెమింగ్ నేతృత్వంలో ఐపిఎల్‌లో మంచి విజయాలు సాధించినప్పటికీ, SA20 లీగ్‌లో మాత్రం జోబర్గ్ జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అల్బీ మోర్కెల్ 2008 ఐపిఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతూ ఏకంగా 125 మీటర్ల భారీ సిక్సర్ బాది రికార్డు సృష్టించారు. క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత ఆయన కోచింగ్ వైపు అడుగులు వేశారు. గతంలో సిఎస్కే ఫ్రాంచైజీలలో వివిధ హోదాల్లో పనిచేసినప్పటికీ, ఒక జట్టుకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడం ఆయనకు ఇదే తొలిసారి. అంతేకాకుండా, భారత్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో సౌతాఫ్రికా జట్టు కోచింగ్ స్టాఫ్‌లో కూడా మోర్కెల్ భాగమయ్యారు.100కు పైగా అంతర్జాతీయ మ్యాచ్‌ల అనుభవం ఉన్న అల్బీ మోర్కెల్‌పై JSK డైరెక్టర్ కాశీ విశ్వనాథన్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. మోర్కెల్‌కు ఆటగాడిగా, కోచ్‌గా తమ ఫ్రాంచైజీ సంస్కృతి బాగా తెలుసని, సౌతాఫ్రికా క్రికెట్ పరిస్థితులపై ఆయనకున్న అవగాహన జట్టుకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. SA20 తదుపరి ఎడిషన్ జనవరి 17, 2027న ప్రారంభం కానుండగా, జోబర్గ్ సూపర్ కింగ్స్ జనవరి 18న పార్ల్ రాయల్స్‌తో తమ మొదటి మ్యాచ్ ఆడనుంది. ఐపిఎల్ ప్రారంభానికి ముందే మోర్కెల్ హెడ్ కోచ్‌గా తన ప్రతిభను నిరూపించుకోవాల్సి ఉంటుంది.



# ఐసీసీ కీలక ప్రకటన.. 2027 వన్డే ప్రపంచకప్‌కు 12 వేదికలు ఖరారు

- **24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆఫ్రికాలో 2027 క్రికెట్ ప్రపంచకప్**
- **దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం**
- **మొత్తం 12 వేదికలను అధికారికంగా ప్రకటించిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్**
- **"త్రీ నేషన్స్, వన్ హార్ట్‌బీట్" పేరుతో అధికారిక బ్రాండ్ ఆవిష్కరణ**
- **14 జట్లు, 57 మ్యాచ్‌లతో సరికొత్త ఫార్మాట్‌లో టోర్నమెంట్ నిర్వహణ**






**డిడి9 వార్త:**

24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పురుషుల క్రికెట్ ప్రపంచకప్‌కు ఆఫ్రికా ఖండం మరోసారి ఆతిథ్యం ఇవ్వనుంది. 2027లో జరగనున్న ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచకప్‌ను దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ మెగా టోర్నమెంట్‌కు సంబంధించిన 12 వేదికలను, అధికారిక బ్రాండ్‌ను ఐసీసీ ప్రకటించింది. జొహన్నెస్‌బర్గ్‌లో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో ఈ వివరాలను వెల్లడించారు.

'త్రీ నేషన్స్, వన్ హార్ట్‌బీట్' (మూడు దేశాలు, ఒకే స్పందన) అనే నినాదంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ఆఫ్రికాలోని ఐక్యత, వైవిధ్యం, "నేను ఉన్నానంటే మనం ఉన్నందుకే" అనే అర్థాన్నిచ్చే 'ఉబుంటు' తత్వాన్ని ఈ బ్రాండ్ ప్రతిబింబిస్తుంది. దక్షిణాఫ్రికాలో 8, జింబాబ్వేలో 3, నమీబియాలో ఒక వేదికను ఈ టోర్నీ కోసం ఎంపిక చేశారు.

కొత్త ఫార్మాట్‌లో టోర్నమెంట్ ఈసారి ప్రపంచకప్‌ను సరికొత్త ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. మొత్తం 14 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో 57 మ్యాచ్‌లు జరుగుతాయి. టోర్నమెంట్‌లో పోటీతత్వాన్ని పెంచేందుకు మూడు దశల విధానాన్ని ప్రవేశపెట్టారు. 12 నుంచి 14వ ర్యాంకులో ఉన్న జట్ల మధ్య జరిగే 'సూపర్ సిరీస్'తో టోర్నీ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించి గ్రూప్ స్టేజ్ నిర్వహిస్తారు. అనంతరం 'సూపర్ 7' రౌండ్, సెమీ ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లు ఉంటాయి.

ఈ ప్రకటనపై ఐసీసీ ఛైర్మన్ జై షా మాట్లాడుతూ.. ఆఫ్రికాలో క్రికెట్ పునరాగమనానికి ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఐసీసీ సీఈవో సంజోగ్ గుప్తా స్పందిస్తూ.. ఈ ఈవెంట్ ఆఫ్రికా సంస్కృతులు, ప్రజలు, క్రీడపై వారికున్న అభిరుచికి ఒక వేడుకగా నిలుస్తుందని తెలిపారు. సవరించిన ఫార్మాట్ టోర్నీకి మరింత ప్రాధాన్యం, ఉత్కంఠను అందిస్తుందని ఆయన వివరించారు.

**వేదికల వివరాలు**

దక్షిణాఫ్రికా: వాండరర్స్ (జొహన్నెస్‌బర్గ్), సెంచూరియన్ (ష్వానే), న్యూలాండ్స్ (కేప్ టౌన్), కింగ్స్‌మీడ్ (డర్బన్), సెయింట్ జార్జ్ పార్క్ (గెబెర్హా), మంగాంగ్ ఓవల్ (బ్లూమ్‌ఫోంటెన్), బోలాండ్ పార్క్ (పార్ల్), బఫెలో పార్క్ (కుగోంపో సిటీ).

జింబాబ్వే: హరారే స్పోర్ట్స్ క్లబ్ (హరారే), క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ (బులవాయో), ఫాలే మోసీఓతున్యా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం (విక్టోరియా ఫాల్స్).

నమీబియా: నమీబియా క్రికెట్ గ్రౌండ్ (విండ్‌హోక్).

**ప్రత్యేక ఆకర్షణగా బ్రాండింగ్**

టోర్నమెంట్ విజువల్ ఐడెంటిటీని ఆఫ్రికన్ సంప్రదాయ వైర్ బౌల్ స్ఫూర్తితో రూపొందించారు. జింబాబ్వే చిల్లీ, ఆఫ్రికన్ రూట్, నమీబ్ డ్యూన్ వంటి ప్రత్యేక రంగులను ఇందులో ఉపయోగించారు. కాగా, సీనియర్ ఐసీసీ గ్లోబల్ ఈవెంట్‌కు నమీబియా ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2003లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యా సంయుక్తంగా ప్రపంచకప్‌ను నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో గ్రేమ్ స్మిత్, మఖాయా ఎన్తిని, హాషీమ్ ఆమ్లా, టెంబా బావుమా వంటి మాజీ, ప్రస్తుత ఆటగాళ్లు పాల్గొన్నారు. టికెట్ సమాచారం కోసం అభిమానులు తమ ఆసక్తిని నమోదు చేసుకోవచ్చని ఐసీసీ సూచించింది.

# డ బ్ల్యూటీసీ రేసులో అసలైన డ్రామా.. 9 మ్యాచ్‌లు, 7 గెలుపులు.. టీమిండియా మైండ్ గేమ్ మొదలు..

**డిడి9 వార్త :**

టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన పూర్తి ఫిట్‌నెస్ సాధించారు. బెంగళూరులోని భారత క్రికెట్ బోర్డు (BCCI) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్వహించిన అన్ని ఫిట్‌నెస్ పరీక్షలలో ఆయన ఉత్తీర్ణులయ్యారు. దీనితో వచ్చే నెలలో శ్రీలంకతో జరగబోయే రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆడేందుకు బోర్డు ఆయనకు అనుమతి ఇచ్చింది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా బుమ్రా గాయపడ్డారు. ఈ గాయం కారణంగానే ఆయన లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకి దూరమవ్వాల్సి వచ్చింది. బుమ్రా ఫిట్‌నెస్ నివేదిక ఆధారంగానే ఆయనను భారత జట్టులోకి ఎంపిక చేశారు. బిసిసిఐ అధికారి ఒకరు తెలిపిన వివరాల ప్రకారం.. బుమ్రా పూర్తిగా కోలుకున్నారని, శ్రీలంకతో జరిగే రెండు టెస్టులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. జట్టు వ్యూహాల్లో ఆయన అత్యంత కీలకమైన ఆటగాడు.

భారత్, శ్రీలంకల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ ఆగస్టు 15న గాల్‌లో ప్రారంభం కానుండగా.. రెండో టెస్ట్ మ్యాచ్ ఆగస్టు 23న కొలంబోలో జరగనుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC) ఫైనల్ రేసులో భారత్ నిలవాలంటే, మిగిలి ఉన్న తొమ్మిది టెస్టుల్లో కనీసం ఏడు మ్యాచ్‌లను గెలవాల్సి ఉంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో వారి సొంతగడ్డపై జరగబోయే సిరీస్ చాలా సవాలుతో కూడుకున్నది కాబట్టి, శ్రీలంకపై ఈ సిరీస్‌ను 20 తేడాతో గెలవడం భారత్‌కు చాలా ముఖ్యం.

ప్రస్తుతం భారత జట్టును గాయాల సమస్య వేధిస్తోంది. ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా, ఆల్ రౌండర్ నితీష్ రెడ్డి గాయాల వల్ల శ్రీలంక సిరీస్‌కు దూరం కాగా, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కండరాల పట్టివేత కారణంగా మొదటి టెస్టుకు అందుబాటులో ఉండటం లేదు. ఫాస్ట్ బౌలర్ ఆకాష్‌దీప్ కూడా ఇంకా వీపు నొప్పితో బాధపడుతున్నారు. ఈ సిరీస్ ద్వారా ఆఫ్‌స్పిన్ ఆల్ రౌండర్ సారాంశ్ జైన్‌కు తొలిసారిగా భారత టెస్టు జట్టులో చోటు దక్కింది. బుమ్రాతో పాటు రవీంద్ర జడేజా కూడా జట్టులోకి పునరాగమనం చేశారు. నవంబర్‌లో స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో 20 తేడాతో ఓటమి తర్వాత భారత్‌కు ఇది మొదటి టెస్ట్ సిరీస్. ప్రస్తుతం WTC పాయింట్ల పట్టికలో భారత్ ఐదో స్థానంలో, శ్రీలంక ఆరో స్థానంలో ఉన్నాయి.

**శ్రీలంక పర్యటనకు భారత జట్టు..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కె.ఎల్.రాహుల్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, సారాంశ్ జైన్, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్.



# 64 బంతుల్లో విధ్వంసం.. ఎవరూ ఊహించని రేంజ్ క్లైమాక్స్..

**డిడి9 వార్త:**

పాకిస్థాన్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో శ్రీలంక మహిళా క్రికెటర్ ఇమేషా దులాని అద్భుతమైన శతకంతో సంచలనం సృష్టించింది. ఈ ఇన్నింగ్స్‌తో ఆమె శ్రీలంక జట్టును విజయతీరాలకు చేర్చడమే కాకుండా ఒక అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంది. మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో శ్రీలంక తరపున సెంచరీ చేసిన రెండో మహిళా బ్యాటర్‌గా దులాని నిలిచింది. అంతకుముందు 2019లో ఆస్ట్రేలియాపై చామరి అటపట్టు శ్రీలంక తరఫున తొలి సెంచరీ సాధించగా, దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత దులాని (64 బంతుల్లో 101 నాటౌట్) ఈ ఘనత సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో శ్రీలంక 10 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టాస్ గెలిచిన శ్రీలంక మొదట ఫీల్డింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 176 పరుగుల భారీ స్కోరు చేసింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో షవాల్ జుల్ఫికర్ 61 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మునీబా అలీ 42 పరుగులు సాధించింది. శ్రీలంక బౌలర్లలో కవిషా దిల్హారి రెండు వికెట్లు తీయగా, కావ్య కవింది, సుగంధిక కుమారి, చాముడి ప్రబోధ తలొక వికెట్ పడగొట్టారు.

అనంతరం 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఓపెనర్లు ఇమేషా దులాని, కెప్టెన్ చామరి అటపట్టు మొదటి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యంతో మంచి ప్రారంభాన్ని ఇచ్చారు. నాశ్రా సంధూ బౌలింగ్‌లో అటపట్టు (39) అవుట్ అయిన తర్వాత, విశిమి గుణరత్నె (3), హర్షిత సమరవిక్రమ (7), కవిషా దిల్హారి



(11) త్వరత్వరగానే నిష్క్రమించారు. అయితే ఒకవైపు వికెట్లు పడుతున్నా దులాని మాత్రం క్రీజులో నిలకడగా ఆడుతూ పాకిస్థాన్ బౌలర్లను ఎదుర్కొంది. ఆమె తన ఇన్నింగ్స్‌లో 17 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 101 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. 19వ ఓవర్ చివరి బంతికి శ్రీలంక విజయాన్ని ఖాయం చేసుకుంది. పాకిస్థాన్ బౌలర్లలో నాశ్రా సంధూ రెండు వికెట్లు పడగొట్టింది.



సీనియర్ నటి సిమ్రాన్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లో వరుస ఆఫర్లతో దూసుకుపోతున్నారు. గత ఏడాది 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న ఆమె, ప్రస్తుతం సూపర్‌స్టార్ రజినీకాంత్ సరసన 'ధర్మన్' అనే ప్రతిష్టాత్మక చిత్రంలో కీలక పాత్రలో నటించబోతున్నారు. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాశీ ఖన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, యోగిబాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్, టర్మరిక్ మీడియా బ్యానర్లపై లోకనాయకుడు కమల్ హాసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాగా, ఇటీవల విడుదలైన రజినీకాంత్ ఫస్ట్ లుక్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. తాజాగా ఒక కార్యక్రమంలో పాల్గొన్న సిమ్రాన్ ఈ సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సినిమా కోసం చిత్ర బృందం మొత్తం ఎంతో కష్టపడి పనిచేస్తోందని, వచ్చే నెల నుంచి తాను కూడా షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు వెల్లడించారు.

# ఆ ప్రతిష్టాత్మక చిత్రంలో నేను భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా

## కొరియన్ కనకరాజు
# ట్రైలర్ డేట్ ఫిక్స్..

సూపర్ స్టార్ రజినీకాంత్ తన 173వ చిత్రంతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి తాజాగా 'ధర్మన్' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇందులో రజినీకాంత్ 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నట్లు తెలుపుతూ.. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా ఆయన పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని హిట్ ఇచ్చారు మేకర్స్. దీంతో సినిమాపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇక త్వరలో సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న 'ధర్మన్'కు సంబంధించి తాజాగా మరో అప్డేట్ కోలీవుడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తుంది. ఈ చిత్రంలో ఇప్పటికే సీనియర్ నటి సిమ్రాన్, యంగ్ బ్యూటీ రాశి ఖన్నా భాగం అయినట్లు తెలుస్తుండగా.. తాజాగా మీనాక్షి చౌదరి కూడా ఈ ప్రాజెక్టులో భాగం అయిందని సమాచారం. ప్రస్తుతం డైరక్టర్ అశ్వత్ మారిముత్తు తమిళ స్టార్ శింబుతో 'STR51' కోసం వర్క్ చేస్తున్నాడు. ఇందులో మీనాక్షి చౌదరిని హీరోయిన్‌గా లాక్ చెయ్యగా.. ఇప్పుడు రాబోయే తలైవా 173లో కూడా ఎంపిక చేశారట. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ అవుతుండగా.. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.



## సెప్టెంబరులో మొదలు.. జనవరికి పూర్తి!



కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబరు నాటికి పూర్తి కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఈ సినిమా దాదాపు ముగింపు దశకు చేరుకుందని.. తాను సెప్టెంబరు నుంచి ఈ చిత్ర నేపథ్య సంగీత పనుల్ని ప్రారంభించనున్నానని తెలిపారు. జనవరి నాటికి ఈ పనులు పూర్తవుతాయని.. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టత ఇచ్చారు. ప్రపంచంతో పాటు కాలాన్ని చుట్టేసే సాహసికుడి కథగా ఈ సినిమా ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. మహేశ్ ఇందులో రుద్రగా.. శ్రీరాముడిగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఆగస్టు 9న ఆయన పుట్టినరోజు నేపథ్యంలో.. ఈ సినిమా నుంచి ఏదైనా కొత్త అప్‌డేట్ బయటకొచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## దీపావళికి 'సూర్య 47'

కథానాయకుడు సూర్య ఇటీవలే 'కరుప్పు' సినిమా విజయంతో తదుపరి చిత్రాల విషయంలో జోరు పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఆయన... మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో ప్రేక్షకుల్ని మరోసారి పలకరించనున్నారు. అయితే తాజాగా సూర్య, కథానాయిక నజ్రియా జంటగా రూపొందుతున్న 'సూర్య 47' చిత్రం కూడా విడుదల తేదీని ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని చిత్రబృందం దీపావళికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. దీపావళికి విడుదల ఖరారైతే ఈ ఏడాది సూర్య ఖాతాలో మూడు చిత్రాలు చేరనున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో నస్లేన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.





తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అంటోంది అందాల తార ప్రీతి ముకుందన్. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళి'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. "మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా. కానీ మా అమ్మానాన్న 'నువ్వు ఇది ఎందుకు ప్రయత్నించకూడదు?' అని ఆడిషన్‌కు వెళ్లమని ప్రోత్సహించారు. దాంతో ఆడిషన్‌లో నా వంతు నేను ప్రయత్నించాను కానీ, ఆ పాత్ర దక్కలేదు. కానీ నా తల్లిదండ్రులు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన క్షణమది. చిత్రపరిశ్రమ ఓ కొత్త ప్రపంచం. మా వాళ్లకి దాని గురించి ఏ మాత్రం తెలియదు కానీ, మనసుకి నచ్చింది చేయమని చెప్పడంతోనే నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాతే నెమ్మదిగా నటన పట్ల అభిరుచి పెరిగి, సినిమాని ప్రేమించడం మొదలు పెట్టాన"ని అంది.

# నాలో ఆత్మవిశ్వాసం నింపిన క్షణం

# ఇది రాముడి యుగానికి ఆరంభం


సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో 'రామాయణ' ఒకటి. నితేశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రని సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడిగా ఓ ప్రధాన పాత్రలో నటిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. "దేవలోకం.. భూలోకం.. పాతాళ లోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం. రావణ రాజ్యం" అంటూ రావణుడిగా యశ్ చెప్పే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్.. చూపుతిప్పుకోనివ్వని విజువల్స్‌తో ఆద్యంతం కట్టిపడేసింది. "సృష్టికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా.. విష్ణు భగవానుడు అవతారమెత్తి లోకాన్ని రక్షించాడు" అంటూ శ్రీరాముడిగా రణ్‌బీర్‌ను పరిచయం చేసిన తీరు.. ఖడ్గం పట్టిన యోధురాలిలా సీత పాత్రలో సాయిపల్లవిని చూపించిన విధానం ఆకట్టుకున్నాయి. ఇక శూర్పణఖ ముక్కు కోసే ఎపిసోడ్.. సీతాపహరణ సమయంలో రావణుడికి - జటాయువుకు మధ్య సాగిన పోరు.. రామ - రావణ యుద్ధం.. ఇలా ట్రైలర్‌లో కనిపించిన ప్రతి సీక్వెన్స్ సినిమాపై అంచనాల్ని రెట్టింపు చేసేలా ఉంది. టీజర్‌కు వచ్చిన విమర్శల్ని దృష్టిలో పెట్టుకున్న చిత్ర బృందం ఈసారి విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్‌ని బట్టి అర్థమవుతోంది. "ఇది రాముడి యుగానికి ఆరంభం" అంటూ ఆఖర్లో వినిపించిన డైలాగ్ ట్రైలర్‌కి ఆకర్షణగా నిలిచింది.



## 'టాక్సిక్'లో నదియా పాత్రను అందుకే ఎంచుకున్నాఅంతా సెట్..?

భిన్నమైన పాత్రల్లో నటించడం తనకిష్టమంటున్నారు బాలీవుడ్ బ్యూటీ కియారా అడ్వాణీ (Kiara Advani). ప్రస్తుతం ఈ భామ 'టాక్సిక్' (Toxic) చిత్రంలో నటిస్తున్నారు. యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో కియారా 'నదియా' అనే పాత్రను పోషిస్తున్నారు. అయితే, గతంలో ఈ సినిమాలోని 'తబాహీ' పాట, పోస్టర్‌తో పాటు కియారా పాత్రపై కొన్ని విమర్శలు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో దీనిపై పెద్ద చర్చ నడిచింది. ఈ విమర్శలను ఆమె కొట్టిపారేసినప్పటికీ.. అసలు ఆ పాత్రను ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చిందో కియారా తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. దర్శకురాలు గీతూ మోహన్ దాస్ చెప్పిన కథ తనపై ప్రభావం చూపిందని తెలిపారు.

"కథ విన్నప్పుడు నా పాత్రను తీర్చిదిద్దిన విధానం చూసి ఆశ్చర్యపోయాను. ఒక నటిగా నేను కోరుకునే అన్ని కోణాలు ఆ పాత్రలో ఉన్నాయి. ఒకే పాత్రలో బలం, బలహీనత, పిచ్చి, సున్నితత్వం ఇలా అన్ని భావాలను చూపించే అవకాశం దక్కింది. ఇలాంటి పాత్ర చేయడం ప్రతి నటికీ ఓ కల. నా కెరీర్‌లో ఇలాంటి క్లిష్టమైన పాత్రను పోషించగలననే ధైర్యం కలిగింది. అందుకే ఈ పాత్రని వెంటనే ఎంచుకున్నా. మహిళలను ఒకే తరహా పాత్రల్లో బంధించి చూపించడం నాకిష్టం ఉండదు.



This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.